# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 06, ఆగస్టు 2023 16 పేజీలు


## మణిపూర్ ఘటన కేంద్రంలోని బీజేపీ కుట్రలో భాగమే

- డబుల్ ఇంజన్ సర్కారు భర్తరఫ్ కంకణబద్ధులు కావాలి - అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ర్రాష అధ్యక్షురాలు విమలక్క



2వ పేజీలో...

## కవిత జగిత్యాల నుంచి పోటీకి సై



2 లో..

బిఆర్ఎస్ మహిళ నాయకురాలు వద్ద నుంచి సిఎం కేసిఆర్‌కు లేఖ

గతంలోనే జగిత్యాల నుంచి పోటీ చేస్తానని ప్రకటన

జగిత్యాల జిల్లాలో గ్రూపు రాజకీయాలతో బిఆర్ఎస్‌లో సతమతం

తెలంగాణ ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మద్దతు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాజకీయాలలో ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎవరు ఉహించలేరు. జగిత్యాల జిల్లా ఉద్యమాల గడ్డ రాష్ట్రంలో ఏది జరిగిన అది జగిత్యాల నుండే ప్రారంభం అవుతుందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో 2023 వచ్చే అసెంబ్లి ఎన్నికలలో జగిత్యాల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి తాటిపర్తి జీవన్ రెడ్డి పోటీ చేయడానికి సిద్ధంగా ఉండగా, బిఆర్ఎస్ నుండి ప్రస్తుత ఎమ్మెల్యే వైద్యులు సంజయ్ కుమార్ పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. అలాగే బిజెపి నుండి ముదుగంటి రవీందర్ రెడ్డి, ఎడమల శైలేందర్ రెడ్డి, భోగ శ్రావణి,పన్నాల తీరుపతి రెడ్డి పోటీ చేయడానికి ఉన్నారు.



## పంట నష్టంపై కేంద్ర బృందానికి వివరాలెందుకు ఇవ్వలేదు..?

ఎన్‌డీఆర్ఎఫ్ క్రింద సాయం చేసిన రూ.3వేల కోట్లు ఎందుకు ఖర్చు చెయ్యలేదు

ఆర్టీసీ విలీనం పేరుతో కార్మికులకు అన్యాయం చేసేందుకు కేసిఆర్ కుట్ర

గవర్నర్ భుజాలపై తుపాకీ పెట్టి బిజేపీని బదనాం చేయాలనుకుంటారా..?

రైతులకు బీఆర్ఎస్ ఏ మేరకు సాయం చేసిందో చెప్పాలి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

2 లో..

**కరీంనగర్, ప్రభాతవార్త :** భారీ వర్షాలు, అకాల వరదలతో 9 ఏళ్ళుగా తెలంగాణ రైతాంగం నష్టపోతుంటే పైసా ఇవ్వడం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని బదనాం చేయడమేంటని బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. గత 8 ఏళ్ళలో కేంద్ర ఎన్‌డీఆర్ఎఫ్ కింద దాదాపు రూ.3వేల కోట్ల నిధులు విడుదల చేస్తే ఇప్పటి వరకు సగానికి పైగా ఖర్చు చేయకుండా దారి మళ్ళించారని మండిపడ్డారు.

## క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందేలా పనిచేయాలి



2లో...

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**తంగళపల్లి, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్ పోలీస్ సిబ్బంది, హోంగార్డు సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్‌కు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై గౌరవ వందనం స్వీకరించారు.

## భూగర్భగనుల పని తీరుపై సింగరేణి డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్

2వ పేజీలో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ పిఅండ్‌పి జి.వెంకటేశ్వర్ రెడ్డి భూగర్భ గనుల పని తీరుకు సంబంధించి అన్ని ఏరియాల జిఎంలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



# కవిత జగిత్యాల నుంచి పోటీకి సై

మొదటి పేజీ తురువాయి..

కాగా బిజెపి అదిష్టానం ఎవరిని గుర్తిస్తదో వేచి చూడాల్సి ఉంది. కాగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గంలో పల్లే నిద్రలతో పాటు వార్డుల పర్యటనలు, శుభాకార్యనికి, అశుభకార్యనికి, సంక్షమ పథకాల అమలు, అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విదంగా చర్యలు తీసుకోవడంతో పాటు, పూర్థిస్థాయిలో పర్యటణలు చేస్తున్నారు.సంజయ్ కుమార్‌కు గ్రామాలలో కొంతవరకు ప్రజల మద్దతు ఉన్నప్పటకి పార్టీలోని విబేదాలతో సమస్యలు తీవ్ర తరం అవుతున్నాయి. కాగా జగిత్యాల జిల్లాలో బిఆర్ఎస్ అపార్టీ నుండి అనేక గ్రూపులు ఉండడంతో పాటు వర్గ విబేదాలు ఎక్కువగా ఉన్నాయి. సంజయ్ కుమార్ సైతం కొంత మందిని ఉద్యమకారులను, ద్వీతీయ శ్రేణి నాయకులను, కార్యకర్తలను దూరం పెట్టడంతో వ్యతిరేక వర్గం ఎక్కువగా అయినదని పలువురు గుసగుస లాడుతున్నారు. దీంతో తెలంగాణ ఉద్యమ కారులు, బిఆర్ఎస్ నాయకులు కొందరు, కార్యకర్తలు కొందరు గ్రూపుల విడిపోయి ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు దూరంగా ఉండడంతో పాటు వ్యతి రెకంగా ప్రచారాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గతంలో ఎమ్మెల్సి కవిత నిజామాబాద్ ఎంపిగా పనిచేసి నప్పటి నుండి జగిత్యాల పై పత్యేక అభిమానం ఉన్న విషయం అందరికి తెలిసిందే. కాగా గత పార్లమెంట్ ఎన్నికలలో కవిత ఓటమి చెందిన అనంతరం, నిజామాబాద్, జగిత్యాలకు వచ్చినపుడు జగిత్యాలనుండి అసెంబ్లి స్థానానికి పోటీ చేయాలని పలువురు పేర్కొనగా అవసరం అయితే పోటి చేస్తానని పలుమార్లు అన్న విషయం అందరికి తెలిసిందే. అందులో భాగంగానే జగిత్యాల నుండి పోటి చేయడానికి కవిత ఆసక్తిగా ఉన్నదని పలువురితో టికేట్ విషయమై చర్చించి సిఎం కేసిఆర్‌కు తెలిసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు గుసగుస లాడుతున్నారు.కాగా ఈ వర్గ విభేదాలతో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పట్టణ మహిళా విభాగ ఉపాధ్యాక్షురాలు రాగుల జ్యోతి పరుశురాం శనివారం జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకే ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కెసిఆర్‌కు లేఖ రాసింది.ఆ ఉత్తరంలో ఎమ్మెల్సీ కవితకు జగిత్యాల నియోజవకర్గంలో ఎక్కువగా పట్టు ఉన్నదని,ఈ నియోజకవర్గంలో ఒక్కసారి గెలిచిన వ్యక్తి రెండవ సారి గెలువడని,గతంలో ఉద్యమకారులైన మాకునూరి జితేంధర్‌రావు,ఒరుగంటి రమణారావు,ప్రస్తుత జెడ్పీచైర్మన్ దావ వసంత,జగిత్యాల టికెట్‌ను ఆశించారు.గతంలో కవిత ఆదేశాల మేరకు సంజయ్‌కుమార్‌ను గెలిపించడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు ప్రజల్లో,సీనియర్ నాయకులు,మద్దతిచ్చేది లేదన్నారు.కార్యకర్తల్లో నాయకుల్లో అసంతృప్తి ఎక్కువగా ఉన్నదని,గెలిచినప్పటి నుండి ఒక్క కార్యకర్తకు ఎలాంటి లాభం చేకూర్చలేదని రాజకీయ పదవులు,నామినేట్ పదువులు సీనియర్‌లను విస్మరించి ప్రజల్లో మంచి పేరు ఉన్నప్పటికీ పార్టీ వ్యక్తులను దిక్కరించి,తన అనుచరులకు,కాంట్రాక్టులకు,పదువులు తన దగ్గరి వాళ్లకు ఇవ్వడం జరిగిందన్నారు.గతంలో అధిష్టాన మాట గౌరవించి సంజయ్‌ను గెలిపించామని,ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని ఎమ్మెల్సీ కవితకు జగిత్యాల నియోజకవర్గ టికెట్ ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు.కాగా జగిత్యాల టికెట్‌ను కవితకు ఇవ్వాలని నాగుల జ్యోతి సిఎం కెసిఆర్‌కు లేఖ రాయడంతో జగిత్యాల జిల్లాలో చర్చనీయాంశమైంది.సిఎం కెసిఆర్ ఈ లేఖతో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాడో వేచి చూడాలని పలువురు గుసగుసలాడుతున్నారు.

# భూగర్భ గనుల పని తీరుపై సింగరేణి డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్

మొదటి పేజీ తురువాయి..



ఏరియాల వారీగా భూగర్భ గనుల పని తీరు, భూగర్భ గనులలో నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకతకు చేపట్టాల్సిన ప్రణాళికలు, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు, భూగర్భ గనులలో ఎస్‌డిఎల్ పని మెరుగు పరిచేందుకు, వాటికి సంబంధించి విడిభాగాల వినియోగం, భూగర్భ గనులలో పూర్తి స్థాయి యంత్రాల వినియోగం, వాటి పని తీరు, ఆర్జీ 1 ఏరియాకు సంబంధించి భూగర్భ గనులలో యంత్రాల పని తీరు, షిఫ్ట్‌ల వారీగా భూగర్భ గనులలో మ్యాన్ పవర్ తదితర అంశాలపై చర్చించారు. ఆర్జీ 1 నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిఎం చింతల శ్రీనివాస్, ఓసిపి 5 పివో కె.చంద్రశేఖర్, ఏజంట్ చిలక శ్రీనివాస్, డిజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, ఇంజనీర్ జితేందర్ సింగ్, మెనేజర్లు నెహ్రు, రమేష్ బాబు, తిరుపతి తదితరులున్నారు.

# మణిపూర్ ఘటన కేంద్రంలోని బీజేపీ కుట్రలో భాగమే

మొదటి పేజీ తురువాయి..

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరిగిన అమానవీయ క్రూర దాష్టీకాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే కారణమని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క ఆరోపించారు. మణిపూర్‌లో మహిళలపై ఆకృత్యాలు, దేహాన్ని రాజ్యహింసతో హైందవీకరించడం, మైనార్టీలు, జాతులు, తెగలను నిర్మూలించడం బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వ కుటిల పథకంలో భాగమేనన్నారు. మణిపూర్ ఘటనలో కారకులైన డబుల్ ఇంజన్ సర్కారును భర్తరఫ్ చేసేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్‌లో మణిపూర్ కుకి మహిళలపై ఆకృత్యాల వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రెస్ భవన్ మణిపూర్‌లో మహిళలపై ఆకృత్యాల వ్యతిరేక కమిటీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వివిధ పార్టీలు, ప్రజసంఘాలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత న్యాయవాది లుక్కా సౌమ్య వివరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన విమలక్క మాట్లాడుతూ.. ప్రపంచంలోనే మణిపూర్ ఘటన భారతదేశం తలదించుకునేలా చేసిందన్నారు. మణిపూర్ కుకీ, జుమీ తెగల మధ్య జరిగిన సంఘర్షణలను పరిష్కరించాల్సిన కేంద్ర, రాష్ట్రాల్లోని బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారు మరింత విద్వేషాలను రెచ్చగొట్టేలా ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. మహిళలను నగ్నంగా తలదించుకునేలా చేసిందన్నారు. మణిపూర్ కుకీ, జుమీ తెగల మధ్య జరిగిన సంఘర్షణలను పరిష్కరించాల్సిన కేంద్ర, రాష్ట్రాల్లోని బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారు మరింత విద్వేషాలను రెచ్చగొట్టేలా ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించి ఒళ్లు జలదరించేలా జరిగిన ఘటనకు బీజేపీ కుట్రలో భాగమేనన్నారు. క్రిష్టియన్లు హిందువులగా చేసేందుకు, సమాజాన్నే హిందువులుగా మార్చేందుకు బీజేపీ పన్నిన కుట్ర అని మండిపడ్డారు. అందమైన మణిపూర్‌లో రక్తపు టేరులను పారించారన్నారు. మహిళలను అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి హత్య చేశారన్నారు. అక్కడి వనరుల సంపదను కొల్లగొట్టి అంబానీ, ఆదానీ దోచిపెట్టేందుకు కేంద్రంలోని బీజేపీ కుట్ర చేస్తున్నదన్నారు. ఆదిఆసీ రాష్ట్రపతిగా మహిళ ఉన్నా ఎందుకు స్పందించడం లేదన్నారు. మణిపూర్ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎందుకు బాధ్యత వహించడం లేదని ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆ కుకీ, జోమీల తెగల మధ్య సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని, ఆయుధాలను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ తెగల నిర్మూలన, హైందవీకరణను తిప్పి కొట్టి తెగలు, జాతుల ఐక్యతకై ఉమ్మడిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ప్రమాదానిన నిరోధించడానికి ప్రజాస్వామిక లౌకిక శక్తులు ఏకమై పోరాడాలన్నారు. ఈనెల 6 నుంచి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ఎదుట మణిపూర్ ఘటనను నిరసిస్తూ ఆందోళనలు చేపట్టాలన్నారు. అనంతరం ఏఐఎఫ్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ.. మణిపూర్‌లో ఇంత పెద్ద సంఘటన జరిగితే కేంద్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోవడంలేదని, ఇలాంటి సంఘటన చూస్తే మనం భారతదేశంలో ఉన్నామని అనిపిస్తుందని అన్నారు. మణిపూర్ ఘటనకి పాల్పడ్డ వారిపైన కఠిన చర్యలు తీసుకోకపోతే భారతదేశ వ్యాప్తంగా ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వివిధ పార్టీలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. మణిపూర్ ఘటనకు నిరసనగా ఈనెల 12న హైదరాబాదులో ఇందిరా పార్కు దగ్గర ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతున్నామని, ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యాప్తంగా ప్రతి జిల్లాల నుండి పెద్ద ఎత్తున మణిపూర్ ఘటనకు నిరసనగా ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి, బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం, వైఎస్సార్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నగేష్, న్యాయవాది కొరివి వేణుగోపాల్, బిసి సంఘం నాయకుడు బిజిగిరి నవీన్, జేఏసీ చైర్మన్ వెంకట మల్లయ్య, దళిత లేపరేషన్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మార్వాడి సుదర్శన్, ఆల్ ఇండియా ఫాదర్ బ్యాక్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తేజ్జి ప్రదీప్‌రెడ్డి, తిమోతి జయరాజ్, క్రిస్టోఫర్, పాస్టర్ వెలిశా తదితరులు మాట్లాడుతూ.. మణిపూర్ ఘటనపైన ప్రభుత్వాలు స్పందించకపోతే అందరకం కలిసి ఒక దాటిపైకి వచ్చి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీధర్‌రెడ్డి, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు ముత్యాల విజయ్‌కుమార్, రాజశేఖర్, లాస్ట్ స్టూడెంట్ కృష్ణవేణి, పిడిఎస్ నాయకులు సాయి, అజయ్, బీడీ కార్మిక సంఘం నాయకులు రాజేశ్వరి, నామిని లక్ష్మి, జగదీష్ సదానందం, మాజీ జెడ్పిటిసి స్వరూప, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టంపై కేంద్ర బృందానికి వివరాలెందుకు ఇవ్వలేదు..?

మొదటి పేజీ తురువాయి..

గత 8 ఏళ్ళలో కేంద్ర ఎన్‌డీఆర్‌ఎఫ్ కింద దాదాపు రూ.3వేల కోట్ల నిధులు విడుదల చేస్తే ఇప్పటి వరకు సగానికి పైగా ఖర్చు చేయకుండా దారి మళ్లించారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఆ నిధులతో ఎంత మంది రైతులకు సాయం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫసల్ భీమా పథకంపై వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన విమర్శలు బండి సంజయ్ తిప్పికొట్టారు. ఫసల్ భీమా పథకం బాగా లేకుంటే .. 9 ఏళ్ళుగా సమగ్ర పంటల భీమా పథకాన్ని ఎందుకు ప్రవేశపెట్టలేకపోయారని నిలదీశారు. ఫసల్ భీమా స్కీం కోసం ఇన్సూరెన్స్ సంస్థలకు కేటాయించిన నిధులకంటే రైతులకు చేసిన సహాయం తక్కువ చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమా పథకంలో చేసిందేమిటని ప్రశ్నించారు. కేసీఆర్‌కు దమ్ముంటే రైతు భీమా అమలు కోసం ఇప్పటి వరకు భీమా కంపెనీలకు కేటాయించిన నిధులెన్ని ..? ఆ పథకం ద్వారా చనిపోయిన రైతు కుటుంబాలకు ఎంత మేరకు సహాయం అందించారనే వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రతిపాదనను బిజేపీ స్వాగతిస్తోందని అన్నారు. ఈ విషయంలో గవర్నర్ భుజాలపై తుపాకీ పెట్టి బిజేపీ బదనాం చేసే నీచమైన కుట్రలను మానుకోవాలని సూచించారు. ఆగమేఘాలపై బిల్లును పంపి సంతకం చేయమంటే ఎలా ..? ఆ బిల్లులో ఏమైనా లోపాలున్నాయా ...? న్యాయమైన ఇబ్బందులు ఉన్నాయా ..? కార్మికులకు పూర్తిగా న్యాయం జరగాలంటే ఏం చేయాలి ...? అనే విషయపై గవర్నర్ పరిశీలించే సమయం ఇవ్వకుండా రబ్బర్ స్టాంప్‌లా సంతకం పెట్టమంటే ఎలా అని ప్రశ్నించారు. ఇటీవల కురిసన భారీ వర్షాలతో కరీంనగర్ జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాలను శనివారం బండి సంజయ్ పరిశీలించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గంఆడి కృష్ణారెడ్డితో పాటు స్థానిక బిజేపీ నాయకులతో కలిసి కేశవపట్నంలో గండిపడ్డ కల్వల ప్రాజెక్టుతో పాటును వీణవంక మండంలలోని కనపర్తి గ్రామ శివారులో దెబ్బతిన్న పూర్తిగా కోతకు గురైన రోడ్డును దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో ఎంపీ బండి సంజయ్ మాట్లాడారు. రాష్ట్రంలో రైతలు పరిస్థితి చూస్తుంటే బాధేస్తుందని, ముఖ్యంగా కరీంనగర్ జిల్లా విషయానికి వస్తే యాసంగిలో మూడు సార్లు వడగళ్ళ వానలు పడ్డాయని, ఈ వానా కాలంలో వారం, 10 రోజుల పాటు భారీ వర్షాలు పడడంతో వేలాది ఎకరాల్లో పెద్ద ఎత్తున పంట నష్టం జరిగిందని తెలిపారు. దెబ్బ మీద దెబ్బ పడి రైతులు కోలుకోలేని విదంగా దెబ్బతిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట వేసుకోవడానికి కూడా చేతిలో పైసల్లేవు. రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులు, లోన్‌లు ఇస్తలేవని అన్నారు. పైకి మాత్రం మాది కిసాన్ సర్కార్ అని కేసీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు పంట నష్టం లెక్కలే పెద్ద బోగస్ అని, అధికారుల అంచనాలన్ని తప్పు లెక్కలేనని, పూర్తి స్థాయిలో వివరాల్లేకుండా అంచనాలు రూపొందించారని, చాలా మండలాల్లో అధికారులు అంచనాలే వేయలేదని, దీనికి కారణం సీఎం కేసీఆర్‌నేనని దుయ్యబట్టారు. గత సంవత్సరం కూడా పంట నష్టంపై అధికారులు వాస్తవిక అంచనాలు పంపితే .. ఇంత నష్టం జరిదిందా .. ఇన్ని డబ్బులెవ్వడిస్తా .. మీకు బుద్ధి లేదా .. ఇంత ఎక్కువ పంట నష్టం జరిగిందని నివేదికలెట్ల పంపుతారా .. అంటూ వ్యవసాయ అధికారులను తిట్టాడని, ఎవరు తక్కువ పంట నష్టం వివరాలు పంపిస్తే వాళ్లను శభాష్ అంటున్నాడని, అందుకే ఈ సారి మాకెందుకొచ్చిందిలే అని తూ .. తూ .. మంత్రంగా పంట నష్టం వివరాలు పంపారని అన్నారు. వాస్తవానికి అధికారులు పంపిన దానికంటే మూడింతల ఎక్కువ నష్టం జరిగిందని, వాగుల పక్కనున్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటి వివరాలే లేవని, రోడ్లు, కల్వర్టులు చాలా చోట్ల మరమ్మత్తులకు గురై, ఇంకా అంచనాలే వేయలేదని, అసలు పంట నష్టం ప్రజలకు జరిగిన ఆస్తి నష్టంపై ఇప్పటి వరకు పూర్తి వివరాలే పంపలేదని, ఈ పరిహారం ఎప్పుడిస్తారో ప్రభుత్వానికే తెలియాలని అన్నారు. ఇన్నేళ్ళు రుణమాఫీ చేయమని మొత్తుకున్నా ... పోరాటాలు చేసినా పట్టించుకోలేదని, ఎన్నికలొస్తుంటే రుణమాఫీ చేస్తానంటూ రైతులను మళ్ళీ మాయ చేస్తున్నాడని, రుణమాఫీ అమలు కావాలంటే రూ.20వేల కోట్లు కావాలని, సర్కారు దగ్గర నయా పైసా లేదని, జీతాలు సక్రమంగా ఇవ్వలేకపోతున్నాడని, అందుకే ఉన్న ఆస్తులన్ని అమ్మి పారేసి తెలంగాణను కుదవ పెట్టే పనిలో ఉన్నాడని, గడువు ముగియక ముందే మద్యం టెండర్లు పిలిచి వేల కోట్లు పొగేసుకుని రాష్ట్రాన్ని మందులో ముంచే పనిలో ఉన్నాడని, ఎందుకంటే ఎన్నికలు కదా ... ఎన్నికల తాయిలాల పేరుతో మళ్ళీ ప్రజలను మోసం చేసి గెలవాలనుకుంటున్నాడని అన్నారు. కేసీఆర్ ఇప్పటికైనా స్వార్ధ రాజకీయాలను పక్కన పెట్టి రైతులను ఆదుకోవాలని, పంట నష్టపోయిన ప్రతి రైతులకు ఎకరాకు రూ.20వేల చొప్పున సాయం చేయాలని, యుద్ధ ప్రాతిపదికన పంటల భీమా పథకాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందేలా పనిచేయాలి

మొదటి పేజీ తురువాయి..

అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్, సిబ్బంది ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట యోగా, ధ్యానం, నడక, ఏదో ఒకటి చేయాలని, సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానివేయాలని, రెగ్యూలర్‌గా హెల్త్ చెకప్ చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ, యునిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్‌కి ఉపయోగపడుతుందన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీసుశాఖకి, జిల్లాకు మంచిపేరు తెచ్చేలా పనిచేయాలన్నారు. సిబ్బందికి ఏదైనా సమస్యతో ఉంటే తనను నేరుగా కలిసి సమస్య తెలియజేయవచ్చని అన్నారు. ఈ పరేడ్‌లో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐలు యాదగిరి, మధుకర్, సిఐలు ఉపేందర్, రవీందర్, ఎస్ఐలు ఆర్ఎస్ఐలు ఆర్మ్‌డ్ సిబ్బంది, సివిల్ సిబ్బంది హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి చేయించుకుంటూ హక్కులను అమలు చేయని తెలంగాణ ప్రభుత్వం

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

పాలకుర్తి, ప్రభాతవార్త.



గ్రామ పంచాయతీ కార్మికులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటూ హక్కులను అమలు పరచడం లేదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. పాలకుర్తి మండ ˇలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె శనివారం 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి, వారికి మద్ధతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాన్ని పరిశు భ్రంగా ఉంచుకున్న పంచాయతీ కార్మికులను తెలంగాణ ప్రభుత్వం అరిగోస పెడుతుందని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని నెల రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం కండ్లుండి చూడనట్లుగా వ్యవ హరిస్తుందని అన్నారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 19500 రూపాయలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, మృతి చెందిన కార్మికుని కుటుంబానికి 10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కార్మికులను వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు పంచాయతీ కార్మికులు చేపట్టే పోరాటాలకు కాంగ్రెస్ మద్ధతుగా ఉంటుందని అన్నారు. ఆయన వెంట నాయకులు పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు. అంతకు ముందు మక్కాన్‌సింగ్ సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్ మండలంలోని పుట్నూర్ గ్రామంలో యువకులతో సమావేశం అయ్యారు. రానున్న ఎన్నికల్లో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వేల్పుల రాజ్‌కుమార్, ముక్కెర శ్రీనివాస్, పాత రవీందర్, గద్దల మహేందర్ తదితరులున్నారు.

# పెద్దపల్లి అభివృద్ధి దాత ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

పెద్దపల్లి అభివృద్ధి దాత ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డిలు అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాయమల్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్ రాజయ్య, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వాక్యాలను బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలో 60 సంవత్సరాల పాలనలో జరగని అభివృద్ధి 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చేసి చూపెట్టారని అన్నారు. పెద్దపల్లి మాజీ మున్సిపాలిటీ చైర్మన్ ఎల్. రాజయ్య, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదని ఆయన మాట్లాడిన మాటలకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిచో నియోజకవర్గంలో ప్రజలు రాబోవు రోజుల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో ఉండి మున్సిపల్ చైర్మన్‌గా ఎలాంటి అభివృద్ధి చెయ్యని ఎల్ రాజయ్య, దాసరి మనోహర్‌రెడ్డిపై వాక్యాలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య, సర్పంచులు పుప్పాల నాగర్జునరావు, గోనె శ్యామ్, కొకంటి



మల్లారెడ్డి, ఎంపీటీసీ సుముఖం నిర్మల మల్లారెడ్డి, మాదాసి సువర్ణ చందు, యూత్ మండల అధ్యక్షుడు నూనెటి కుమార్, గొడుగు మల్లయ్య, జక్కే రవీందర్, బొమ్మ శ్రీనివాస్, ధర్మల రవి, కట్ల వెంకటేష్, తదితరులున్నారు.

# రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్

పాలకుర్తి, ప్రభాతవార్త.



రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని కేశోరాం గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. రైతులకు 19వేల కోట్ల రూపాయల రైతు రుణ మాఫీకి చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని కన్నాలలో రైతులతో కలిసి బయ్యపు మనోహర్ రెడ్డి కెసిఆర్ చిత్ర పటానికి శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, రైతును రాజుగా మార్చాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కేశోరాం సిమెంట్ కర్మాగారం కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దాడి మహేష్, కమాన్‌పూర్ సింగల్ విండో చైర్మన్ భాస్కర్ రావు, కన్నాల సింగల్ విండో వైస్ చైర్మన్ కుడికాల సురేష్, రాణాపూర్ బిఆర్ఎస్ నాయకులు తిరుపతితోపాటు పలువురు కన్నాల రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన మాల మహానాడు జిల్లా నాయకులు

జగిత్యాల, ప్రభాతవార్త :



ఎన్నికల సంఘం సూచన మేరకు ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వోల బదిలీల ప్రక్రియ నేపథ్యంలో జగిత్యాల రూరల్ ఎమ్మార్వోగా పనిచేస్తున్న నవీన్‌కుమార్ కరీంనగర్ జిల్లాకు బదిలీకాగా జగిత్యాల రూరల్ ఎమ్మార్వోగా రామ్మోహన్ నియమితులయ్యారు. కాగా తెలంగాణ మాల మహానాడు జిల్లా నాయకులు నూతన బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో రామ్మోహన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిద్దె శంకర్ జిల్లా మీడియా ఇంచార్జ్ నీరటి గంగాధర్, జిల్లా యూత్ అధ్యక్షులు నర్ర రాజేంధర్, డివిజన్ అధ్యక్షులు పల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు డిఎస్పీ వెంకటస్వామి ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మోతె గ్రామంలో శనివారం ఉదయం కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఎవరికైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులుకానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామాలుగా చేయాలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యంతోనే ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్‌ప్లేట్స్ లేని 22 వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఆరీఫ్‌అలీ ఖాన్, ఎస్సైలు ఎఎస్సైలు హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ డిస్ట్రిక్ట్ గార్డు సిబ్బంది హోమ్‌గార్డ్సు పాల్గొన్నారు.


# మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట, ప్రభాతవార్త



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గంను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా శనివారం ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా సాసాల రాజు, ఉపాధ్యక్షులుగా కచ్చకాయల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా సోమశెట్టి వెంకటేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైనా అధ్యక్షులు సాసాల రాజు మాట్లాడుతూ కాపు సంఘం అభివృద్ధి కోసం పని చేస్తానని, సంఘం సభ్యులందరమూ సంఘటితంగా ఉన్నప్పుడే అభివృద్ధి దిశగా పయనిస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికైనా సభ్యులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బాలరాజు, సుంకరి రెడ్డి, మహేష్, గంగయ్యలతో పాటు సభ్యులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు



# బట్టలు ఆరేస్తుండగా కరెంట్ షాక్

**-బాలిక మృతి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



బట్టలు ఉతికి ఆరేస్తుండగా కరెంట్ షాక్ వచ్చి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోరండ్ల గ్రామానికి చెందిన బొజ్జ సంపత్ చిన్న కూతురు బొజ్జ సమత వయస్సు 19 సంవత్సరాలు శనివారం ఉదయం 9:30 గంటల ప్రాంతంలో బట్టలు ఉతికి ఇనుప తీగపై ఆరేస్తుండగా ప్రమా దవశాత్తు కరెంట్ షాక్ వచ్చి మరణించిందని మృతురాలు తండ్రి బొజ్జ సం పత్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎల్ యం డి ఎస్ఐ ప్రమోద్‌రెడ్డి తెలిపారు.

# నిజామాబాద్‌లో నకిలీ నోట్ల చలామణి..!

కోనరావుపేట, ప్రభాతవార్త




కోనరావుపేట మండలం నిజామాబాద్‌లో నకిలీ నోట్లు చలామణి సాగుతోంది. శనివారం గ్రామంలో ఓ వ్యక్తికి రూ. వంద నోట్లు నకిలీది రావడంతో కలవరం చెందాడు. తాను నిత్యవసర వస్తువుల కొనుగోలు చేసే సమయంలో నకిలీ నోటు వచ్చిందని, కొద్ది రోజుల క్రితం ఇలానే రెండు రూ. వంద నోట్లు రావడంతో చింపివేసినట్లు తెలిపారు. అయితే కొద్ది రోజులుగా గ్రామంలో నకిలీ నోట్లు చలామణి సాగుతున్నట్లు ప్రచారంలో ఉంది. శనివారం అది కాస్త బయటకు రావడంతో నకిలీ నోటును గుర్తించడం జరిగింది. దీంతో నకిలీ నోట్ల చలామణి పోలీసులు అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# శాలివాహన మండల యూత్ కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట, ప్రభాతవార్త

కోనరావుపేట మండలం శాలివాహన కుమ్మరి సంఘం యూత్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండలంలోని నిజామాబాద్ ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యూత్ అధ్యక్షులుగా వంగపల్లి రాము, ప్రధాన కార్యదర్శిగా పైడిపాల పరుశురాములు, ఉపాధ్యాక్షులుగా ఇద్దగిరి బాలకిషన్, కోశాధికారిగా వంగపల్లి కిషన్, కార్యదర్శిగా దుంపటి ప్రదీప్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, అరవింద్, అజయ్, మనోహర్, అజయ్, వంశీ, నితీష్‌లుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాము మాట్లాడుతూ తమ సంఘ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి పర్శరాములు, దేవరాజు, శ్రీనివాస్, శోభన్, రామచంద్రం, మల్లయ్యలు ఉన్నారు.

# గోరక్షక్ దళ్ సభ్యుని కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం అందజేత

కుభీర్, ప్రభాతవార్త :

మహారాష్ట్రలోని శివుని గ్రామ సమీపంలో ఇటీవల దుండగుల దాడిలో గోరక్షక్ దళ్ సభ్యుడు శేఖర్ తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. శనివారం మహారాష్ట్రలోని నాందేడ్ పట్టణానికి చెందిన భజరంగ్‌దళ్ విశ్వహిందూ పరిషత్, శ్రీరామ జన్మభూమి, గోరక్షక్ దళ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రమేష్ నార్లవార్ స్థానిక విఠలేశ్వర ఆలయంలో బాధిత కుటుంబ సభ్యులకఉ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ హిందువులంతా ఐక్యమత్యంతో ఉండి హిందువుల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. శేఖర్ మృతిపై విచారణ వ్యక్తం చేశారు.

# ముర్రు పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

కోరుట్ల, ప్రభాతవార్త



పుట్టిన బిడ్డకు పట్టిన ముర్రు పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రేమలత అన్నారు. పట్టణంలోని భీమునిదుబ్బ, బోయవాడలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ, తల్లుల జీవితాల్లో తల్లిపాల ప్రాముఖ్యత, దాని ఆవశ్యకతపై అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ముఖ్య లక్ష్యమన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతంలో సమానమని, బిడ్డ, శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు, పిండి పదార్థాలు, ప్రోటీన్లు, విటమిన్ల వంటి పోషకాలన్నీ తల్లిపాలలో సమతూకంలో ఉంటాయన్నారు. కాన్పు అయిన తర్వాత అరగంట నుండి వచ్చే ముర్రుపాల ప్రాముఖ్యత ముఖ్యమైందని, భావి ఆరోగ్యానికి భీజం వేసిది ముర్రుపాలేనని ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతాయన్నారు. అనం తరం శ్రీమంతాలు, అన్నప్రసనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం బుజ్జమ్మ, ఆశావర్కర్లు అన్నపూర్ణ, జ్యోతి, భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీలు హిమగిరి, లక్ష్మి, ప్రేమలత, ప్రసన్న, లక్ష్మి, రజిత, ఆర్పీ శ్రీదేవితో పాటూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయల సమస్యల పరిష్కారం పీఆర్టీయూతోనే సాధ్యం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పీఆర్టీయూ సభ్యత్వ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, బోయినిపల్లి ఆనంద్‌రావులు తెలిపారు. గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్టీ యూతోనే సాధ్యమన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అబ్దుల్ వాజిద్, కార్యదర్శి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు కోయిల సత్య నారాయణ, తునిక వెంకట్, సుదీర్, నాయకులు సర్తాజ్ అహ్మద్, కృష్ణ, సైఫ్, అలీ, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ కమీషనర్‌గా రాజేశ్వర్ బాధ్యతలు స్వీకరణ

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల మున్సిపల్ నూతన కమీషనర్‌గా టి.రాజేశ్వర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఆయాజ్ సిరిసిల్లా కమీషనర్‌గా బదిలీ కాగా, కరీంనగర్ కార్పోరేషన్‌లో అసిస్టెంట్ కమీషనర్‌గా పనిచేస్తున్న రాజేశ్వర్‌ను కోరుట్ల బదిలీ చేశారు. నూతనంగా ఎన్నికైన కమీషనర్ రాజేశ్వర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజేశ్వర్‌ను మున్సిపల్ అధికారులు అభినయ్, శ్రీనివాస్, ప్రవీణ్, తిరుపతిలు ఘన స్వాగతం పలికారు.

## వరదల పరిష్కారం కోసం కోరుట్ల ఎమ్మెల్యే ఎంపీకి లేఖ

కోరుట్ల, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన వర్షాలతో పట్టణంలోని 9, 10, 11వ వార్డులు, పలు కాలనీలు జలమయమయ్యాయి. వరదల పరిష్కారం కోసం మద్దుల చెరువు, అయిలాపూర్ నుండి రైల్వే స్టేషన్ ప్రహరీ గోడ నుండి కాలువ నిర్మాణం కోసం రైల్వే శాఖ నుండి అనుమతి ఇప్పించాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌కు కోరుట్ల ఎమెమ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ లేఖ వ్రాసారు. ఈ కాల్వ నిర్మాణం కోసం అనుమతి ఇప్పిస్తే రానున్న రోజుల్లో మద్దుల చెరువు నుండి వచ్చే వరద నీరు కాలనీలోకి రాకుండా నేరుగా వాగులోకి వెళ్లే విధంగా ఉంటుందన్నారు. అట్టి లేఖను కోరుట్ల పోస్టాఫీస్ నుండి ఎంపీ కార్యాలయానికి బీఆర్ఎస్ యూత్ నాయకులు పోస్టు చేశారు.

## గంగిపల్లిలో గాలికుంటు వ్యాధినివారణ టీకాలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని గంగిపల్లి గ్రామంలోని పశువులకు గాలికుంటు, ముద్దచర్మ వ్యాధి నివారణకు టీకాలను శనివారం వేశారు. గ్రామంలోని 550 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రంగు భాస్కరచారి, ఉపసర్పంచ్ తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ అంజిత్‌రావు, డాక్టర్ అరవింద్‌రెడ్డి, డాక్టర్ సుస్మితరెడ్డి, సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, బలరాం, విజయలక్ష్మి, సమత, మమత, కనకయ్య, అనిత పోచయ్య పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్, మాదాపూర్, కల్లూర్, సర్పరాజ్‌పూర్, అంగన్‌వాడి సెంటరులలో తల్లిపాల వారోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ వారోత్సవాల సందర్భంగా గర్భిణిలకు బాలింతలకు, తల్లిపాల ప్రామ్యుతను, అక్షర భ్యాస్యం, అన్నాప్రసన్నాలు, సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తోట శారద లింగారెడ్డి, దారిశెట్టి రాజేష్, జడ్పిటీసీ దారిశెట్టి లావణ్య, వనతడుపుల అంజయ్య, దానవేణి సాయమ్మమల్లయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్ షామినా సుల్తాన షైనిమాథ్యు, కార్యదర్శులు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడి టీచర్లు, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హైనా దాడిలో పాడి లేగదూడ మృతి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి గ్రామస్థుడు మల్లం శ్రీనివాస్ అనే రైతుకు చెందిన పాడి లేగదూడ శుక్రవారం రోజున రాత్రి హైనా దాడిలో చనిపోయినట్లు రైతు తెలిపాడు. రోజు వారిలాగే పశువుల పాక వద్ద లేగదూడను ఉంచామని, శుక్రవారం రాత్రి సమయంలో హైనా దాడి చేసిందని, తెల్లవారి జామున వెళ్ళి చూసే సరికి లేగదూడ చనిపోయి ఉన్నదని, శరీరంలోని కొన్ని భాగాల్ని మాత్రమే హైనా తిని మిగిలిన కళేబరాన్ని అక్కడే వదిలి వెళ్ళిందని రైతు ఆవేదన చెందుతున్నాడు. మండలంలో ఇప్పటికే చాలా గ్రామాల్లో హైనా దాడుల్లో పాడి గేదెలు, లేగదూడలు మాత్రమే చనిపోతున్నాయని రైతులు తెలుపుతున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

మానకొండూర్, ప్రభాతవార్త :



సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేవ ప్రజలకు వరంలాంటిదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు అన్నారు. మండల కేంద్రంలోని సుడా క్యాంప్ కార్యాలయంలో శనివారం దేవంపల్లి గ్రామానికి చెందిన ఎస్.స్వప్న రూ.2లక్షలు, బి.శ్రీనివాస్ రూ.25వేల రూపాయలు ముఖ్యమంత్రి సహానిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు అందజేశారు. దేశంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారని తెలిపారు. జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఊటూర్ పిఏసిఎస్ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిరిశెట్టి రాజేందర్, రఘు పాల్గొన్నారు.




## ముగిసిన శక్తి పంచాయతన యాగం

కోరుట్ల, ప్రభాతవార్త



అధిక శ్రావణ మాసం సందర్భంగా లోక కళ్యాణార్థం శ్రీవిద్యాసేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీవేంకటేశ్వ రస్వామి ఆలయంలో త్రయా హ్నిక పంచకుండాత్మ శక్తి పంచాయతన యాగం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా అర్చకులు పాలెపు రాజేశ్వరశర్మ, పాలెపు శ్యాంసుందర్‌శర్మల ఆధ్వర్యంలో ఆలయంలో త్రయాహ్నిక పంచకుండాత్మిక మహాశక్తి యాగం, అర్చనలు, సప్తశతి చండీ హోమం, శక్తి పంచాయతన మూలమంత్ర హోమం, పూర్ణాహుతి, మహా నీరాజనం, గురు వందనం, మహదాశీర్వచనాలు చేపట్టారు. చివరి ఘట్టాన్ని మహా పూర్ణాహుతిని శ్రీవిద్యా ధురంధరులు, మాన్యశ్రీ గంగావరం నారాయణశర్మ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాలెపు నర్మద రాజేశ్వరశర్మ, శ్యామ్‌సుందర్‌శర్మ, భీర్నంది భానుమూర్తి, సేవాపతి ప్రవీణ్‌కుమాచారార్య, చంద్రశేఖరశర్మ, నితిన్‌కుమార్, సతీష్ పాండే, సాయికిరణ్‌శర్మ, రాజేంద్రప్రసాద్‌శర్మ, వెంకటరమణ, నరసింహమూర్తి, అరుణ్‌శర్మ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు, కాల్వగడ్డ శ్రీరామలింగేశ్వర ఆలయ సభ్యులు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో సంజయ్‌కుమార్ పర్యటన


కోరుట్ల, ప్రభాతవార్త



మన ఇంటికి -మన సంజయ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 13వ వార్డులో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రజల ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలుసుకున్నారు. వార్డు ప్రజలు సమస్యలు సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా ఎమెమ్మల్యే సూచనలతో పరిష్కరిస్తామన్నారు. వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలే అవకాశందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అనం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, బీఆర్ఎస్ నాయకులు ఆడెపు మధు, చింతమణి ప్రభు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య కళాశాలలో స్వాగతోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల స్వాగతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదువకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నలువాల శేఖర్‌రెడ్డి, ముసిపట్ల రాజేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తులు స్వీకరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం తలపెట్టిన గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు నిర్మించుకోవాలనుకుంటున్న లబ్ధిదారులను నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస్ శనివారం తెలిపారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి సొంత స్థలం కలిగి ఉండాలన్నారు. ఆర్‌సీసీ కలిగిన ఇల్లు లబ్ధిదారునికి ఉండకూడదన్నారు. లబ్ధిదారుడు దరఖాస్తుతో పాటు ఆధాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జతచేసి దరఖాస్తులను ఈ నెల 10లోపు మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

# జగిత్యాల వార్త

## దమ్మన్నపేట-ఆత్మకూర్ అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట్, ఆత్మకూర్ గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముర్రుపాల ప్రాముఖ్యత, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం,ఎగ్స్ ,పాలు,అనుబంధాహారం పిల్లలకు తినిపిం చాలని,సీజనల్ వ్యాధుల భారీనా పడకుండా పరిశుభ్రత పాటించా లని,తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మమత,అంగన్వాడీ టీచర్స్ రజిత,వసంత, గర్భవతులు బాలింతలు తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## బోర్లను ప్రారంభించిన సర్పంచ్

సారంగాపూర్,ప్రభాతవార్త :

బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘ స్థలంలో ముదిరాజ్ సంఘమునకు సంబంధించిన స్థలంలో నూతన బోర్లను శనివారం గ్రామ సర్పంచ్ గుడిసె శ్రీమతిజితేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆడెపు మల్లేశ్వరితిరుపతి,విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యశోధ శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బండారి పెద్దరాజం,వార్డు సభ్యులు ఆడేపు సరోజన,ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న డిఎస్పీ రాజశేఖర్‌రాజుకి ఆత్మీయ వీడ్కోలు


జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన బదిలీలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ ఏసిపిగా బదిలీపై వెళుతున్న డిఎస్పీ రాజశేఖర్‌రాజును జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ శాలువాతో సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు.

## శ్రీ చైతన్య ఫ్రెషర్స్ హంగామా

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని పద్మ నాయక కళ్యాణ మండపంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ శనివారం చాల హుషారుగా సాగింది. విద్యార్థులు ఆటపాటలతో హోరేంతించారు. పిల్లల నృత్యాలు చూపా రుల ను ఆకట్టుకున్నాయి. కళాశాల చైర్మన్ మునిపట్ల రాజేంధర్ మాట్లాడుతూ జగిత్యాలలో మొట్టమొదటి సారిగా నార్త్ ఇండియా ఫ్యాకల్టీ చే ఐఐటీ అండ్ నీట్‌పై శిక్షణ ఇస్తున్న సంస్థ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల అని చెప్పారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని,మంచిగా చదివి ఉన్నత స్థాయికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల,డైరెక్టర్ మల్లేశంగౌడ్, పిన్సిపల్ శ్రీకాంత్,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## బండిని మర్యాదపూర్వకంగా కలిసిన గుండబోయిన

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బండి సంజయ్ కుమార్ మొట్టమొదటిసారిగా కరీంనగర్‌కు వచ్చిన సందర్భంగా ఆయన నివాసంలో బిజెపి రామగుండం కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు, సంపర్క్ అభియాన్ మంథని అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

## రోడ్లపైనే పశువుల సంచారం...ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంలో ప్రధాన రోడ్లపై ప్రతిరోజు పశువులు సంచరిస్తుండడంతో రోడ్లపై వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురవు తున్నారు. స్థానికులు కొందరు తమ పశువులను రోడ్లపై వదులుతుండగా గాంధీ విగ్రహం నుండి నంది విగ్రహం మీదుగా పశువులు ప్రతిరోజు సంచరిస్తున్నాయి. దాంతో కొన్ని సార్లు ద్విచక్ర వాహనదారులు పశువులను తప్పించే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. పండ్లు కూర గాయలు విక్రయించే వారు సైతం వీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై చిన్న పిల్లలు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ధర్మపురి క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుండగా,బస్టాండ్ నుండి గుడికి వెళ్లే దారిలో పశువులు సంచరిస్తుండడంతో భక్తులు కూడా అసౌకర్యం గురవుతున్నారు. రోడ్లపై పశువులు సంచరిస్తే వాటిని గోషాలకు పంపిస్తామని మున్సిపల్ అధికారులు కొద్ది రోజుల క్రితం ఓ ప్రకటన విడుదల చేసినప్పటికీ అలాంటి చర్యలు మాత్రం తీసుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. రోడ్లపై పశువులు తిరగకుండా అదికారులు,చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

భారతీయ జనతా యువమోర్చా జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో బిజెవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం యువత,నిరుద్యోగులు వందలాది మంది పోరాడి ప్రాణం త్యాగం చేసి సాధించుకున్న స్వరాష్ట్రంలో 10 ఏళ్ల అవుతున్న ఉద్యోగ నియామక లేక నిరుద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్న ఆత్మహత్యలు చేసుకుంటున్న ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. 2018లో నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటి వరకు నిరుద్యోగ భృతి 3016 చెల్లించలేదని,50 నెలలకు మొత్తంగా 1.68,890 చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నోటిఫికేషన్ వేయకుండా నిర్లక్ష్యానికి వివక్షకు గురిచేస్తే రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క నిరుద్యోగి భుజం తట్టి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి మంచే రాజేష్,బిజెవైఎం జగిత్యాల జిల్లా కోశాధికారి గుర్రం రంజిత్‌రెడ్డి,ఉపాధ్యాక్షులు కురుమ రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి చింత అనిల్,బిజెవైఎం పట్టణ అధ్యక్షులు కొండ్ర రవితేజ,జగిత్యాల అర్బన్



మండల అధ్యక్షులు అజయ్,సారంగాపూర్ మండల అధ్యక్షులు దీటి వెంకటేష్,ప్రధాన కార్యదర్శి చుక్కల ప్రేమ్‌సాగర్,బిజెవైఎం అర్బన్ ప్రధాన కార్యదర్శి శేఖర్,పట్టణ ఉపాధ్యాక్షులు కూసరి మహేష్,పులి శ్రీధర్,వినీత్‌గౌడ్, నిఖిల్,ఆనంద్‌సింగ్,అఖిల్,తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలంలోని పోరండ్ల, పొలాస గ్రామాలలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది. తల్లిపాల వారోత్సవాల సంబందించి పోస్టర్స్ ,వీడియోలను అందరి ముందు ప్రదర్శింపచేసి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. తల్లిపాలే బిడ్డకు దేవుడు ఇచ్చిన వరం అని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ జి.జానకి,జె.లావణ్య స్వయం సహాయక గ్రూప్ సభ్యులు,అంగన్వాడీ టీచర్లు శారద,లక్ష్మి,ఉషారాని,మమత,ప్రభావతి,గంగలక్ష్మి ,తల్లులు పాల్గొన్నారు. జగిత్యాల పట్టణంలోని గోవింద్‌పల్లి,చిలుకవాడ అంగన్వాడీ కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల సంబంధించి పోస్టర్స్ ,వీడియోలను అందరి ముందు ప్రదర్శింపచేసి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. తల్లిపాలే బిడ్డకు దేవుడు ఇచ్చిన వరం అని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొలగాని ప్రేమలత,సూపర్వైజర్ రాణి, స్వరూపరాణి, అంగన్వాడీ టీచర్లు గంగజమున,హరిత,పవిత్ర తల్లులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తుల స్వీకరణ

ధర్మపురి,ప్రభాతవార్త :

సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక స్తోమత లేని నిరుపేదలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ది పొందేందుకు ధరఖాస్తులు ఈనెల 10 వరకు స్వీకరించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ రమేష్,ఎంపిపి చిట్టిబాబు వేరువేరుగా శనివారం ప్రకటనలో తెలిపారు. ధర్మపురి మున్సిపల్ పరిధిలో సొంత స్థలం ఉన్నవారు ధరఖాస్తుకు తమ ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు,బ్యాంకు ఖాతా బుక్ జిరాక్స్ కాపీలతో పాటు భూమి పత్రాలు,ఫోటో జతపరిచి మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 10 లోపు అందించాలని కమిషనర్ తెలిపారు. అలాగే ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇల్లులేని నిరుపేదలు సొంత స్థలం ఉన్నట్లయితే గృహలక్ష్మి పథకానికి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని ఎంపిపి చిట్టిబాబు తెలిపారు.

## గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తుల స్వీకరణ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఇల్లులేని నిరుపేదల కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గృహ లక్ష్మి పథకానికి అర్హులైన వారు ఈనెల ఐదు నుండి పదవ తేదీ వరకు ఎలిగేడు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరిస్తామని తహసీల్దార్ జై.స్వర్ణ తెలిపారు. దరఖాస్తు వెంట స్థలం హక్కు పత్రము రేషన్‌కార్డు, ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రము,ఆదాయ ధ్రువీకరణ పత్రం నివాస ధ్రువీకరణ పత్రాల జిరాక్స్‌లను జతచేయాలని తెలిపారు.

## కార్మిక ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా జెండా ఆవిష్కరణ

ఎండపల్లి,ప్రభాతవార్త :



ఎండపల్లి మండలం కొండా పూర్ గ్రామంలో భవన నిర్మాణ రంగాల జగిత్యాల జిల్లా అధ్య క్షులు ఎనగందుల గంగయ్య కార్మిక ఆవిర్భావ దినోత్స వం సందర్బంగా జెండా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎంతో మంది కార్మికుల కృషి ఫలితంగానే ఈ రోజు మనకు ప్రత్యేకంగా లేబర్ డిపార్ట్మెంట్ ఏర్పడింది అని గుర్తు చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్యభీమా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి శేఖర్,మండల ఉపాధ్యాక్షుడు లింగంపెల్లి నర్సయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల నర్సయ్య,ఆవుల సత్తయ్య,గ్రామ శాఖ కోశాధికారి దర్శనాల లచ్చయ్య, ,లింగపెల్లి దుర్గయ్య,మన్నే జితేంద,రేగుంట భీమయ్య,ఎనగందుల లింగయ్య,తాడూరి నారాయణ,రేగుంట వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



మెట్టుపల్లి వార్త

## నిఘానేత్రం సహాయంతో దొంగ పట్టివేత

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :




నిఘానేత్రం సహాయంతో దొంగను పట్టుకున్నట్లు మెట్‌పల్లి సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో మెట్‌పల్లి పట్టణానికి చెందిన గొట్టెముక్కల సాయికుమార్ అనే దొంగను విలేకరుల సమావేశంలో అరెస్టును చూపించి వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మెట్‌పల్లి మండలం కొనరావుపేట గ్రామానికి చెందిన స్వరూప గత నెల 3న బ్యాంక్ పని మీద మెట్‌పల్లి పట్టణానికి వచ్చి బ్యాంక్ ఖాతా బుక్ జిరాక్స్ కాపీ అవసరం ఉండడంతో ఆమె సాయికుమార్‌ను అడగగా అమాయకంగా, ఒంటరిగా ఉన్న మహిళకు అగంతకుడు సాయికుమార్ బ్యాంక్ ఖాతా బుక్ జిరాక్స్ కాపీ తీయిస్తానని మాయమాటలు చెప్పి తన స్కూటీ మీద గండి హనుమాన్ సమీపాన గల చెట్ల పొదల్లోకి తీసుకెళ్ళి ఆమెను బందరాయితో కొట్టి చంపుతానని బెదిరించి ఆమె మెడలో నుండి బంగారు పుస్తెలతాడు, చెవి కమ్మలని దోచుకున్నాడు. కాగా ఆమె భర్త శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు సిసి టివి పరిశీలించి వాటి ఆధారంగా నిందితుడు ఉపయోగించిన వాహనాన్ని గుర్తించారు. మెట్‌పల్లి పట్టణంలోని లక్ష్మి కన్సలెన్సీకి చెందినదిగా గుర్తించి వారిని విచారించగా సాయికుమార్ అనే వ్యక్తి కిరాయికి తీసుకుని నడుపుతున్నాడని తేలడంతో పోలీసులు అతని కోసం గాలిస్తున్న క్రమంలో రాజేశ్వర్‌రావుపేట గ్రామ శివారులో పోలీసులు శనివారం ఉదయం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితుడు తాను కిరాయికి తీసుకున్న తెలుపు రంగు మెస్ట్రో స్కూటీపై దోచుకున్న బంగారు నగలను మోర్తాడ్‌లో అమ్ముదామని వెళ్తా పోలీసులను చూసి భయపడి పారిపోయే క్రమంలో మెట్‌పల్లి సిఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు నిందితుడిని పట్టుకుని అదుపులోకి తీసుకుని విచారించగా తాను చేసిన నేరాన్ని అంగీకరించాడు. కాగా నిందితుడి నుండి 3 తులాల బంగారు పుస్తెలతాడు, చెవికమ్మలు రికవరి చేసుకుని అరెస్ట్ చేసినట్లు వివరాలు వెల్లడించారు. అతి తక్కువ కాలంలో దోపిడి కేసును చేధించిన మెట్‌పలిల సిఐ కె.లక్ష్మీనారాయణ, ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమాసాగర్, కానిస్టేబుళ్ళు కిరణ్, సంతోష్, అనిల్‌ల బృందాన్ని జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :




మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణను మెట్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేని సుజాత సత్యనరాయణ, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావులు శనివారం ప్రారంభించారు. ఈమేరకు చైర్‌పర్సన్ మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో మెట్‌పల్లి ప్రజలు మెట్‌పల్లిలో ఇళ్ళు లేనివారు ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకొనుటకు మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 10లోపల గృహలక్ష్మి దరఖాస్తు స్వీకరణ కౌంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ రాజ్‌కుమార్, అర్‌వి అక్షయ్, ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు గుర్తు తెలియని వ్యక్తుల వెంట వెళ్ళరాదు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఒంటరి మహిళలు, యువతులు, బాలికలు ఎవరూ కూడ సహాయం కోసం గుర్తు తెలియని వ్యక్తుల వెంట వెళ్ళరాదని మెట్‌పల్లి సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై ఉమాసాగర్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మెట్‌పల్లి సిఐ మాట్లాడుతూ ఒంటరి మహిళలు, యువతులు గుర్తు తెలియని వ్యక్తుల మాయమాటలు నమ్మి ఒంటరిగా వారి వెంట వెళితే ధన, మాన ప్రాణాలను అపాయముంటుందని జాగ్రత్త వ్యవహరించాలని సూచించారు. అలాగే మెట్‌పల్లి పట్టణం, పరిసర గ్రామాలలోని మోటర్ కన్సల్టెన్సీల యాజమానులు ఎవరూ కూడా వారి కన్సెల్టెన్సీల ద్వారా గుర్తు తెలియని, అనుమానస్పద వ్యక్తుల వద్ద నుండి వాహనాలు కొనడం, అమ్మడం, కిరాయికి ఇవ్వడం లాంటి లావాదేవిలు చేయరాదన్నారు. ఒకవేళ అవసరం అయినచో పూర్తి వివరాలు తెలుసుకుని అమ్మే, కొనే, కిరాయికి తీసుకోవడానికి గల కారణాలు తెలుసుకుని గుర్తింపు కార్డు కాపీని తీసుకోవాలన్నారు. ఒకవేళ ఎవరైనా అనుమానస్పదంగా వ్యవహరించినట్లనిపిస్తే పోలీసులకు తెలియపరచాలన్నారు. అలాగే మెట్‌పల్లి పట్టణ, పరిసర గ్రామాలలో బంగారు, వెండి వర్తక వ్యాపారులు గుర్తు తెలియని వ్యక్తుల నుండి బంగారు నగలు కొనరాదని, ఒకవేళ అవసరం అయినచో అమ్మే వ్యక్తి పూర్తి వివరాలు తెలుసుకుని అందుకు గల కారణాలు తెలుసుకుని విధిగా వారి గుర్తింపు కార్డు కాపీని తీసుకోవాలని సూచించారు. ఎవరైనా అనుమానస్పదంగా వ్యవహరిస్తే పోలీసులకు తెలియజేసి సహకరించాలన్నారు.

## గృహలక్ష్మి పథకంకు దరఖాస్తు చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని ఇల్లు లేని ప్లాట్లు ఉన్న నిరుపేద కుటుంబాలకు సిఎం గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన తరుణంలో గృహలక్ష్మి పథకంక అర్హులైన లబ్ది దారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిపి జాజాల భీమేశ్వరి శనివారం తెలిపారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం లబ్దిదారులు తమ ఆధార్‌కార్డు కాపీని, రేషన్ కార్డు కాపీని, భూమి పత్రము కాపీని, పాస్‌పోర్టు సైజ్ ఫోటోను దరఖాస్తు ఫాంతో జతచేసి సంతకంతో కూడిన దరఖాస్తు ఫాంను ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అలాగే గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన సిఎం కెసిఆర్‌కు, స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గృహలక్ష్మి పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథంకు అర్హులైన నియోజకవర్గ ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయాలలో, మున్సిపల్ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన లబ్దిదారులు తమ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, భూమి పత్రం, పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సిఎం కెసిఆర్ పేద ప్రజల, మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారాని అందులో భాగంగానే ఇళ్ళు లేని వారికి, ప్లాటు ఉండి ఇళ్ళు కట్టుకునే వారి కోసం గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టారాని తెలిపారు. టిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారాని తెలిపారు.

## కుస్తాపూర్‌లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ సరికెల లక్ష్మి మహిపాల్ ఆధ్వర్యంలో శనివారం సిడిపిఎస్ సూపర్ వైజర్ భారతి సమక్షంలో తల్లిపాల వారోత్సవాలు, చిన్నారులకు అన్నప్రాసన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సిడిపిఎస్ సూపర్‌వైజర్ భారతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మురళి, అంగన్‌వాడీలు, ఆశాలు, ఎఎన్ఎంలు, ఐకెపిలు, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల గౌడ యువజన సంఘం అధ్యక్షుడుగా మల్లేశం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల గౌడ యువజన సంఘం అధ్యక్షుడిగా మల్లేశంని జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ గౌడ్ నియమించినట్లు తెలిపారు. శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గౌడ సంక్షేమ కొరకు నావంతు ప్రయత్నం చేస్తానన్ని అన్నారు. జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ గౌడ్, బోల్లం నాగరాజ్ గౌడ్, రమేష్, నారాయణ ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

## దరఖాస్తు చేసుకున్న వారందరికీ రూ.లక్ష ఇవ్వాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష బిసి బంధు పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న ప్రతీఒక్క అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని విశ్వబ్రాహ్మణ, విశ్వ కర్మ మాతృ సంఘం జిల్లా అధ్యక్షుడు కట్ల రాజానందం కోరారు. శనివారం డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పట్టణంలో నిర్మాణమవుతున్న శ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం పనులను వెంటనే ప్రారంభించి, పూర్తి చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అర్హత గల వారందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలని విన్నవించారు. అనంతరం పూర్తి స్థాయి జిల్లా కమిటీని నియమించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగుల మల్యాల కుమారస్వామి, ముఖ్య సలహాదారు గర్రెపల్లి నారాయణ స్వామి, పట్టణ అధ్యక్షుడు మియాపురం రమేష్, ఉపాధ్యక్షులు కాసర్ల నర్సింహ చారి, కార్యదర్శులు మునిగంటి క్రిష్ణా, కందుకూరి ప్రభాకర్, సిరికొండ వేణు, అలుబోజు రాజేందర్, స్వామి తెలుకుంట వెంకట రమణ, తాటకొండ అనిల్, నాగుల వేణు, బ్రహ్మణపల్లి లక్ష్మీనర్సయ్య, నాగవెల్లి శ్రీమన్నారాయణ, గుగ్గిల్ల శంకరాచారి, శ్రీరాముల శ్రీనివాస్, శివపల్లి లక్ష్మణాచారి, గర్రెపల్లి అనిల్ కుమార్, దేవరకొండ గోవర్ధన్, కట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీరాముల రేణుకను సన్మానించారు.

## బాధిత కుటుంబ సభ్యులకు రామారావు పటేల్ పరామర్శ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

కుబీర్ మండలంలోని చాత గ్రామానికి చెందిన జాజుల అంజయ్య భార్య రాణి ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు. దీంతో వారి కుటుంబ సభ్యులను ముధోల్ నియోజకవర్గ భాజాపా నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పటేల్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయనతోపాటు కుబీర్ మాజీ ఎంపిపి నాగేష్, వెంకట్‌రావు పటేల్, పెద్దన్న, బాలాజీ పటేల్, కర్నం గంగాధర్, దేశెట్టి విఠల్, భూమారెడ్డి, భోజన్న, నడ్పి సాయినాథ్, రాటి పీరాజీ, ప్యాట లక్ష్మణ్, సాయినాథ్, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేపట్టాలి

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్

**మానకొండూర్, ప్రభాతవార్త :**

రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణలో భాగంగా చేపడుతున్న నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జివి.రామకృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజలందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఊటూర్ పిఏసిఎస్ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సరిశెట్టి రాజేందర్, సీతాల తిరుపతి, కొట్టె రఘు తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ బాధితులను పరామర్శించిన బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

డెంగ్యూ వ్యాధి సోకి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో విష జ్వరాలు, డెంగ్యూ వ్యాధి సోకి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటుచేసి మందులను అందించాలని డిమాండ్ చేశారు. రోగాలతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్న మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి ఇప్పటి వరకు వైద్యాధి కారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించలేదని విమర్శించారు. కబ్జాలు, కమీషన్లపై ఉన్న శ్రద్ధ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలపై లేదని మండిపడ్డారు. ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ల సంఖ్య పెంచాలని కోరారు. ఆయన వెంట ముత్యంరెడ్డి, మార గంగారెడ్డి, తక్కల రమణ రెడ్డి, అంజయ్య, నాగరాజు, సాయిలు, బాలకృష్ణ, ఆనంద్, కృష్ణ, తులసీ రామ, తదితరులు ఉన్నారు.



## పట్టి వెంకట కృష్ణ ఆరోపణలు అర్ధ రహితం

### -బీఆర్ఎస్ వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



బిజేపి పార్టీ అను బంధ బీజీవైఎం జిల్లా అధ్యక్షుడు పట్టి వెంకట కృష్ణ బీఆర్ఎస్ పార్టీ ఐ ఎమ్మెల్యే, ఎంపీలపై చేసిన విమర్శలు అర్ధరహితమని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ అన్నారు. శనివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం ఏడాదికి 2 కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని ఆయన చెప్పారు. రాష్ట్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసిఆర్ నిరంతర కృషి చేశారని తెలిపారు. ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యేలను నిలదీయాలని వెంకటకృష్ణ పిలుపునియ్యడం సరైంది కాదన్నారు. సోయిలేని వెంకట కృష్ణ ఇలాంటి ఆరోపణలు చేస్తే తరిమి కొడతామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ, బిఆర్ఎస్‌వై నాయకులు సన్నిబాబు, దమెర కిరణ్, షేక్ యూనిస్, యాసిన్, శాంత కుమార్, రాజు, వినయ్, వెంకటేష్, రాజేందర్ పాల్గొన్నారు.

## కుభీర్ తహసిల్దార్‌గా ఎం.సోము బాధ్యతల స్వీకరణ

**కుభీర్, ప్రభాతవార్త :**

కుభీర్ మండల తహసిల్దార్‌గా ఎం.సోము శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన విశ్వంభర్ మంచిర్యాల జిల్లా భీమవరం మండలానికి బదిలీపై వెళ్లారు. సోము ఆదిలాబాద్ జిల్లా బజారత్నూర్ మండలం నుంచి బదిలీగా కుభీర్ తహసిల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సోము మాట్లాడుతూ మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. రైతులకు మండల వాసులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్‌ను స్థానిక సిబ్బంది శాలువత పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

**ఖానాపూర్, ప్రభాతవార్త :**



అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఖానాపూర్ పట్టణంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇందూర్ విభాగ్ ఎస్ఎఫ్ఎస్( స్టూడెంట్ ఫర్ సేవ) కన్వీనర్ చంద్రగిరి శివకుమార్ మాట్లాడుతూ జిల్లాలో బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు ఆత్మహత్యలు జరుగుతున్నా జిల్లాలో ఉన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పట్టించుకోని పాపాన పోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి వ్యతఇరేక విధానాలను అవలంభిస్తు ఈ రాష్ట్రంలో విద్యార్థుల జీవితాన్ని గాలికి వదిలేసి నిరుద్యోగుల జీవితాన్ని రోడ్డుపాలు చేసి రాజకీయ పబ్బం గడుపుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలో 11శాతం నిధుల ఇచ్చిన ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు కేవలం ఆరు శాతం నిధులు కేటాయించి విద్యార్థులకు తీరని అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్‌ను అండగా చూసుకుని చదువుకుంటున్న పేద విద్యార్థులను పట్టించుకోవడం లేదని, 5300 కోట్ల స్కాలర్‌షిప్‌లని పెండింగ్‌లో ఉంచి విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. స్కాలర్‌షిప్‌లు రిలీజ్ చేయకపోవడం వల్ల యాజామన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కనీస మౌళిక సదుపాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న 1,91000 ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

## ప్రతీ ఒక్క బీసీకి బీసీబంధు ఇవ్వాలని ధర్నా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



ప్రతీ ఒక్క బీసీకి బీసీ బంధు ఇవ్వాలని భైంసా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందర బీసీ మిత్రులందరూ కలిసి శనివారం ధర్నా చేయడం జరిగింది. బీసీ బంధు లక్ష రూపాయలు కాదు ఒక్కొక్క బీసీకి 10 లక్షల రూపాయల చొప్పున బీసీబంధు ఇవ్వాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు. దీంతోపాటు బీసీలకు జనాభా ప్రాతిపదికన 60 శాతం ఉన్నటువంటి బీసీలకు చట్టసభల్లో స్థానం కల్పించాలి. దామాషా ప్రకారం బీసీల వర్గీకరణ చేసి బీసీలకు చట్టసభల్లో సీట్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే 24 అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ప్రతీ ఒక్క పార్టీలు బీసీలకు 60 శాతం ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి అసెంబ్లీకి పంపించాలని, ఏ పార్టీ అయితే బీసీలకు అత్యధిక సీట్లు ఇచ్చి నిలబడెతుందో ఆ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలంతా మద్దతు తెలపడం జరుగుతుందన్నారు. ఏ పార్టీ అయితే బీసీలకు అవమానపరిచి ఉన్న చూపులు చూస్తే ఆ పార్టీకి పూర్తిగా తెలంగాణలో ఉన్న బీసీలంతా వ్యతిరేకంగా ఓటు వేయాలని మేము మనవి చేస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని మేము ఒకటే డిమాండ్ చేస్తున్నాం. మీరు ఎప్పుడైతే బీసీలకు బందు ఇస్తున్నారో అది తప్పకుండా పాటించాలని మేము డిమాండ్ చేస్తున్నామన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు రామారావు పటేల్ పరామర్శ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

కుభీర్ మండలంలోని చాత గ్రామానికి చెందిన జాజుల అంజయ్య భార్య రాణి ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు. దీంతో వారి కుటుంబ



సభ్యులను ముధోల్ నియోజకవర్గ భాజాపా నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పటేల్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయనతోపాటు కుభీర్ మాజీ ఎంపిపి నాగేష్, వెంకట్‌రావు పటేల్, పెద్దన్న, బాలాజీ పటేల్, కర్నం గంగాధర్, దేశెట్టి విఠల్, భూమారెడ్డి, భోజన్న, నడ్పి సాయినాథ్, రాటి పీరాజీ, ప్యాట లక్ష్మణ్, సాయినాథ్, నాగేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు యువకుల చేరిక

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన 50 మంది యువకులు శనివారం రోజున పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువకులు దాసరి తరుణ్, మహ్మద్ రిసిఫ్, అభిరామ్, అవినూరి సాయి, రత్న సాయి, అవునూరి సాయి, బత్తుల భరత్‌లతో పాటు మరో 43 మంది చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ దేవసాని ఆనంద్, సీనియర్ నాయకులు ఎండీ గౌస్, ఓజియార్, దాసరి ప్రతాప్, కాన్నూరి రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ బాధితులను పరామర్శించిన బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

డెంగ్యూ వ్యాధి సోకి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

# దండకారణ్యంలో.. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ల సంస్మరణ వారోత్సవాలు

- 2-3 తేదిలలో ఎరుపెక్కిన తెలుగు రాష్ట్రాల సరిహద్దులు
- భద్రత ఏర్పాట్ల మధ్య భారీగా తరలివచ్చిన.. గిరిజన జనం
- మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ వెల్లడి


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అణగారిన.. తాడిత, పీడిత ప్రజల కోసం సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించి అమరులైన మావోయిస్టుల కోసం ప్రతియేటా జూలై 28వ తేది నుండి ఆగస్టు 3వ తేది వరకు అటు ఏవోబిలోను, ఇటు తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో సంస్మరణ వారోత్సవాలు సాగుతూ ఉంటాయి. ఈ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 2-3 తేదిలలో తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో ఆశేశంగా తరలివచ్చిన గిరిజన గూడాల ప్రజల సమక్షంలో 500మంది పై చిలుకు మావోయిస్టులు, వంద మందికి పైగా అగ్రనేతల సమక్షంలో నాలుగు రోజుల పాటు తాత్కలిక ఎర్రటి బట్టలతో స్థూపాలు నిర్మించి, అన్ని విధాల ఏర్పాట్లు చేసి, రెండు రోజుల పాటు ఆటపాటల మధ్య ఘనంగా సంస్మరణ వారోత్సవాలు నిర్వహించినట్లు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ శనివారం మీడియాకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ సంస్మరణ వారోత్సవాలపై పోలీసులు డేఘా కన్నువేసి నిఘా పెట్టినప్పటికి, పోలీసుల బలగాల కళ్లుకప్పి మావోయిస్టులు తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో రెండు రోజుల పాటు కనివిని ఎరగని రీతిలో వారోత్సవాలను నిర్వహించడం పోలీస్ శాఖకు సవాల్‌కు మారింది. మూడు నాలుగు రోజుల పాటు వందలాది మంది దండకారణ్యంలో స్థూపాల నిర్మాణం చేసి ఒక్కరోజు ముందుగానే వారోత్సవాల జరిగే కూడలికి కొన్ని కిలోమీటర్ల దూరం నుండి మావోయిస్టులు గిరిజన జనంతో ఆటలు, పాటలు పాడుతూ ఊరేగింపుగా సమావేశ స్థలానికి చేరుకున్నట్లు మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ప్రపంచ సోషలిజాన్ని నిర్మించడంలో భాగంగా నూతన ప్రజాస్వామిక విజయం కోసం మావోయిస్టు పార్టీ మహోపాధ్యాయులు కామ్రేడ్ చారుమజుందర్, కామ్రేడ్ కన్హయ్ చటర్జీలు చూపిన ప్రజాయుద్ధ మార్గంలో సామ్రాజ్యవాద, దళారి దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రజాపోరాటాలకు నాయకత్వం వహిస్తూ, విప్లవ ప్రతిఘాతుక సమాధాన్, సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడులను విరోచితంగా ఎదుర్కొంటూ నెత్తురు చిందించిన అమరులకు ఘనంగా నివాళులు అర్పించడానికి రెండు రాష్ట్రాల సరిహద్దుల్లోకి విప్లవ ప్రజానీకం, పెద్దలు, చిన్నలు, యువకులు, యువతులు, మహిళలు, అమరుల కుటుంబాలు, బంధు మిత్రులు, స్నేహితులు తండోపతండాలుగా తరలివచ్చి తమ కోసం ప్రాణాలర్పించిన అమరులకు జోహార్లు అర్పించారని జగన్ తన లేఖలో వివరించారు. రెండోవ తేది ఉదయం 11.30నిమిషాలకు దూర ప్రాంతం నుండి ఊరేగింపుగా సభాస్థలికి పంచాయితీల వారిగా బ్యానర్లు, ప్లేకార్డులు, చేతబోని, అమరవీరుల ఆశయాలను తుదవరకు కొనసాగిద్దాం, ప్రజాస్వామ్యవాదం, దళారి బూర్జువ వర్గం, భూస్వామ్యం నశించాలి, నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి, భారత కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి, మార్క్సిజం, లెనినిజం, మావోయిజం వర్ధిల్లాలి అంటూ అమరుల పేరుపేరున అమర్‌రహై, విప్లవ ప్రతిఘాతుక వ్యూహాత్మాక దాడులను ఒడిద్దాం, బ్రాహ్మణీయ హిందూత్వ, ఫాసిజాన్ని ఒడిద్దాం అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తూ ముందుకు సాగినట్లు జగన్ తన లేఖలో వివరించారు. అనంతరం ఎర్రజెండాను ఎత్తి రెడ్ సెల్యూట్ చేసి ఉన్న జనం మెల్కొండి, పేద ప్రజలారా అనే ఇంటర్నేషనల్ జెండా గీతాన్ని అందరు ఆలపించినట్లు పేర్కొన్నారు. అనంతరం కేం ద్ర కమిటీ మావోయిస్టు అగ్రనేత అమరుడు, ప్రజల ప్రియతమ నాయకుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్, దూల దాదా, స్మారకార్థం మూడు పంచాయితీల జనతన సర్కార్, ప్రజలు స్వచ్చందంగా పాల్గొని, ఎంతో అద్భుతంగా, సుందరంగా నిర్మించుకున్న స్థూపాన్ని కామ్రేడ్ ఆనంద్ సహచరి (భార్య) కామ్రేడ్ పద్మ ఆవిష్కరించినట్లు మావోయిస్టుల లేఖలో తెలిపారు. అనంతరం జోహార్లు పాటను ఆలపించారు. ఆ తర్వాత అమరవీరుల త్యాగాలను ఎత్తిపడుతూ, వారి ఆదర్శాలను ప్రేరణగా తీసుకుని అమరుల ఆశయాలను పరిపూర్తి చేయాలని మావోయిస్టు అగ్రనేతలు ఉపన్యాసాలు కొనసాగించినట్లు తెలిపారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, అమరులకు తలవంచి వినమ్రంగా శ్రద్ధాంజలి ఘటించినట్లు జగన్ పేర్కొన్నారు. మణిపూర్‌లో కుకి, ఆదివాసి ప్రజలపై మైదాన ప్రాంత మైతి ప్రజలను రాజ్యాంగ విరుద్ధంగా ఎస్టి జాబితాలో కలిపి రెండు సామాజిక వర్గాల ప్రజల మధ్య చిచ్చును రగిల్చి క్రిస్టయన్, హిందూ ప్రజల మధ్య తీవ్రమైన మత ఘర్షణలు సృష్టించిన తాజా ఉదాహరణ ఈరోజు మనకు ప్రత్యేక్షంగా కనపడుతున్నదని మావోయిస్టులు లేఖలో తెలిపారు. ఈ సమావేశాలలో అమరుల కుటుంబాలను వేదికపైకి ఆహ్వానించి ప్రజలకు పరిచయం చేయడం జరిగిందని, వాళ్లు తమ కొడుకుల, బిడ్డల త్యాగాల గొప్పతనాన్ని ఎత్తిపడుతూ అనుబంధాలను పంచుకున్నట్లు లేఖలో తెలిపారు. పీడిత ప్రజల కోసం అండగా, మరెంతో మంది విప్లవ కారులు తయారు కావాలని మావోయిస్టు అగ్రనేతలు పిలుపునిచ్చారు. ఈ సంస్మరణ వారోత్సవాలలో చైతన్య నాట్యమండలి, జన నాట్యమండలి చేపట్టిన సంస్కరణ కార్యక్రమాలు రెండు రోజుల పాటు వారి పాడిన పాటలు, నాటకలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయని మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పంపిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు.

## సింగరేణి ప్రభావిత గ్రామాల ఆర్అండ్ఆర్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త :** మంథని నియోజకవర్గంలోని సింగరేణి ప్రభావిత గ్రామాల్లో ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించి మిస్సయిన దాదాపు 100 కుటుంబాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీని ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం రాష్ట్ర శాసనసభలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని సింగిరెడ్డిపల్లి, మంగలిపల్లి, లద్నాపూర్, చందనాపూర్ ఎస్సీకాలనితో పాటు సింగరేణి ప్రభావిత గ్రామాలలో ఇంతవరకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదని కేవలం అడ్యాల, రచ్చపల్లికి మాత్రమే ఆర్అండ్ఆర్ ప్లాట్ స ఇచ్చారని ఆయన తెలిపారు. రామగిరి మండలంలోని సింగరేణికి సంబంధించిన భూనిర్వాసితుల గ్రామాలు చందనాపూర్, సింగిరెడ్డిపల్లి, పెద్దంపేట, మంగలపల్లి, జల్లారం, రచ్చపల్లి ఎస్సీకాలనిలో భూనిర్వాసితుల ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరించాలన్నారు. లద్నాపూర్ గ్రామంలో గ్రామంలో ఆర్అండ్ఆర్ ప్రయోజనం చేకూరనని 282మందికి వెంటనే ప్యాకేజీ అమలుచేయాలన్నారు. గతంలో లద్నాపూర్ గ్రామానికి మంత్రులు హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ వచ్చిన సందర్భంలో వారికి ఆర్అండ్ఆర్ సమస్యల పరిష్కారానికి వినతిపత్రాలు అందించామని ఆయన గుర్తు చేశారు. చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న సమస ్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. చందనాపూర్ ఎస్సీ కాలనిలోకి వరదలు వచ్చిన సమంలో కరంటు తీసేసారని నేటికి వారికి కరెంటు లేదని సింగరేణి అధికారుల నిర్లక్ష్యం మూలంగానే వారికి కరెంటు రాలేదన్నారు.

**సింగరేణి కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి...** సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని సింగరేణి సంస్థ రెగ్యులర్ చేయాలని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి గనులను ప్రైవేట్ వారికి ఇవ్వటంతో సింగరేణిలో ఉదో ్యగాలు కరువైయ్యాయని ఎంఎండిఆర్ చట్టంపై ప్రైవేటేజన్ కూల్ మైన్ స సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెల్లడించాలన్నారు. సింగరేణి సంస్థకు సంబంధించి 6గనులను ప్రైవేట్ సంస్థలకు ఇచ్చిందని ఆయన అన్నారు.



జన్‌కోకు ఇచ్చిన తాడిరెట్ల బొగ్గుగనిని ఎఎంఆర్ సంస్థకు అప్పగించిందన్నారు. అదేవిధంగా గోదావరిఖని 5ఒసి మైన్,సత్తుపల్లి సిహెచ్‌సి, శ్రావణపల్ల, మందమర్రి, కోయగూడెంకు సంబంధించినవి ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించటంతో ప్రవేట్‌పరం కనిపిస్తు ందన్నారు. దీనితో తెలంగాణలో సింగరేణలో ఉదో ్యగాలు కరువైయ్యాయని ఆయన అన్నారు. ప్రస్తుతం సింగరేణిలో 40,000మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని వీరిలో ఎంతమందిని రెగ్యులర్‌చేస్తారు ఎప్పుడు చేస్తారో చెప్పాలని శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రభుత్వాని ప్రశ్నించాడు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన పెద్దపల్లి ఎంపీ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అసెంబ్లీలో మంత్రి కెటిఆర్‌ను పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్కను అందజేశారు. టిఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినందుకు గాను, రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీ ప్రకటన చేసి రైతులపై భారం తగ్గించినందుకు గాను వారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో చర్చించిన పలు అంశాలను మంత్రి కెటిఆర్‌కు పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత వివరించారు.

## భారీ వర్షాలతో తెగిన రోడ్డును పరిశీలించిన ఎంపి బండి సంజయ్



**వీణవంక, ప్రభాత వార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని కనగర్తి గ్రామంలో తెగిన తార్ రోడ్డు ను కరీంనగర్ ఎంపి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ శనివారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం భారీ వర్షాలకు వేలాది ఎకరాల్లో పంటలు నష్టపోయినప్పటికి నష్ట పరిహారం అందించడంలో నిర్లక్ష్యం చేస్తుంది. ఇదిలా ఉండగా శంకరపట్నం మండలంలో కల్వల ప్రాజెక్టు గండితో వీణవంక, శంకరపట్నం రైతులు మత్స్యకారులు నష్టపోయారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి మరమ్మత్తులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, నాయకులు సమ్మిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తో పాటు మాజీ విండో చైర్మన్ పెద్ది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపులకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్ పంచాక్షరి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా మద్యం దుకాణాల టెండర్ల ప్రకియ నిర్వహించేందుకు గెజిట్ నోటిఫికేషన్ వెలువడిందనీ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ పంచాక్షరి తెలిపారు. శనివారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సూపరిండెంట్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లలో 48 మద్యం దుకాణాలకు 2023-2025 సంవత్సరానికి టెండర్ల ప్రకియా నిర్వహించడానికి గెజిట్ నోటిఫికేషన్ జారి చేయడం జరిగిందని అన్నారు. 48 దుకాణాలను రిజర్వేషన్‌ల ప్రకారం డ్రా తీయడం జరుగుతుందని అన్నారు. గౌడ కమ్యూనిటికి 15శాతంకు 9 ఎస్సి రిజర్వేషన్‌కు 5దుకాణాలను డ్రా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులను సమీకృత కార్యాలయంలోని జి 36 గదిలో తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏ షాప్ ఎంత వ్యాపారం జరిగిందో హెల్ప్‌డెస్‌లో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. సమీప ఎక్సైజ్ హౌస్ ఆఫీసర్‌ని సంప్రదించవచ్చుని అన్నారు. ఒక వ్యక్తి దరఖాస్తులను ఎనైన్న దరఖాస్తులను చేయవచ్చునని అధికారి తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల సిఐ ముస్తాఫా, ఎల్లారెడ్డిపేట సిఐ ఎంపిఆర్ చంద్రశేఖర్, వేములవాడ సిఐ గుండేటి రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామార్ధ్యాలు పెంపొందించుకోవాలి

- డీఈవో జనార్ధన్ రావు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** తొలిమెట్టు శిక్షణ తరగతులను వినయోగించుకొని ఉపాద్యాయులు విద్యార్థుల్లో అభ్యసన సామర్ధ్యాలు పొంపొందించాలని భాషనైపుణ్యం, గణీత అభ్యసన సామార్ధ్యాలు సాదించేలా చూడాలని డీఈవో జనార్ధన్ రావు సూచించారు. ఎల్ ఎం డీ కాలనీలోని డైట్ కళాశాలలో తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల ఉపాద్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ శిబిరంలో శనివారం మాట్లాడారు. ప్రస్తుత శిక్షణలో పిల్లల్లో సూక్ష్మ సామార్ధ్యాల సాధనపై మరింత అవగహన పెంచుకోవాలన్నారు. టీచింగ్ మాడ్యూల్, పిల్లల అబలందరికి అభ్యాసన దీపికలు ఇప్పటికే అందించామని తెలిపారు. పిల్లల్లో గణితంపై ఆసక్తి రేకెత్తెలా విద్యాభోధన చేయాలన్నారు. బడికి రాని పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థులు చధువుకు దూరం చూడాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ మరింత పెంచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా సెక్టోరియల్ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ గణిత భావనల పరిచయం సమస్యల సాధన పట్ల అవగహాన కల్పించారు. గన్నేరువరం మండల నోడల్ అధికారి కట్ట రవింద్రాచారీ, పర్లపల్లి మరియు జంగపల్లి క్లస్టర్ నోడల్ అధికారులు దేవశంకర్, సుమలత, రిసోర్స్ పర్సన్స్ కరుణాకర్, చంద్రశేకర్, మాధవ్, శ్రీనివాస్, రెండు మండలాల సంబంధించిన గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా అల్ఫోర్స్‌లో హరితోత్సవ్ కార్యక్రమం





**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** చెట్లు మానవాళికి రక్షణ కల్పించడమే కాకుండా వివిధ రకాల వనులను కల్పించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తాయని, సమాజ అభివృద్ధి తోడ్పాటునందిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లి అల్ఫోర్ ఇ-టెక్నో స్కూల్‌లో తెలంగాణకు హరితహారంలో భాగంగా నిర్వహించినటువంటి హరితోత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ.. నేడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, తెలంగాణకు హరితహారం ప్రారంభించిన నాటి నుండి వారిని స్ఫూర్తిగా తీసుకొని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లోపాటు సమాజంలో హరితహారం కార్యక్రమాన్ని ఒక పండుగగా నిర్వహించడం చాలా హర్షదాయకమని చెప్పారు. ప్రతి ఒక్కరు చెట్ల పెంపకాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని, వాటి సంరక్షణకై కృషి చేసి, హరిత తెలంగాణ కలను సాకారం చేయాలని కోరారు. మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా వాటి పరిరక్షణకై బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. మొక్కల పంపిణీ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని, వారు ఆలపించిన గేయాలు ప్రకృతి పరిరక్షణకై తోడ్పాటు అందిస్తాయని అభిప్రాయపడుతూ ప్రతి ఒక్కరు వృక్షాల పరిరక్షణను ప్రాథమిక బాధ్యతను నిర్వర్తించాలని, అందమైన సమాచారాన్ని మిగతా సమూహాలకు తెలియజేసి సమాజంలో పచ్చదనం శాతాన్ని పెంచాలని పెంపొందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు





**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వీ.రవిందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. స్వచ్ఛమైన స్నేహం దేవుడిచ్చిన వరం అని, కృతజ్ఞతలు తెలపడానికి వేదికగా ప్రతి ఏటా ఆగష్టు మొదటి ఆదివారం రోజు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం జరుకుంటామని అన్నారు. ఎదుటి వారిలోని కోపాన్ని, లోపాన్ని భరించే వారే నిజమైన స్నేహితులని, స్నేహం అనేది ఇలా ఉండాలి .. అలా ఉండాలి అంటూ దానికి ఒక నిర్దిష్టమైన లెక్కలు, అంచనాలు ఉండవని, మనకు గురువులా బోధించి, దారి చూపి, తప్పు చేసినప్పుడు మందలించే వ్యక్తి నిజమైన స్నేహితులని, మంచి స్నేహితుల మధ్య ఎటువంటి మొహమాటాలు, రహస్యాలు ఉండవని, అవసరమైనప్పుడు నిస్సంకోచంగా తమ కష్టసుఖాలను ఒకరినొకరు పంచుకోవాలన్నారు. ఇలాంటి వాతావరణం ఆల్ఫోర్స్ కళాశాలలో తమ విద్యార్థినుల మధ్య ఉండాలని ఆకాంక్షిస్తూ వేడుకలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ డా.బి.విజయలక్ష్మి, జీ.చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థునులు పాల్గొన్నారు.

# భగవతిలో ఆరెంజ్ డే వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** భగవతి పాఠశాలలో ప్రీ ప్రైమరీ కిడ్స్‌కు రంగుల యొక్క ప్రాముఖ్యతను, వాటి యొక్క విశిష్టతను తెలియజేయడానికి ఆరెంజ్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరెంజ్ కలర్ డ్రెస్‌లలో సందడి చేయగా, ఆరెంజ్ కలర్ పువ్వులు, పండ్లతో వేదికను అలంకరించారు. ఆరెంజ్ కలర్ యొక్క విశిష్టతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ప్రత్యేక వేషధారణతో హనుమంతుని వేషధారణలో ఆకట్టుకున్నారు. విద్యార్థులు తమ తమ చిన్ని చిన్ని మాటలతో ఆరెంజ్ కలర్ విశిష్టతను వివరించారు. పాఠశాల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ కిడ్స్‌కు రంగుల యొక్క విశిష్టతను తెలియజేసే ఆరెంజ్ డే వేడుకలు అభినందనీయమని, వీటి ద్వారా విద్యార్థులు మనసులలో రంగుల యొక్క గుర్తింపు తేలికగా ఉంటుందని తెలియజేశారు. ఇందుకు సహకరించిన తల్లి దండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, విద్యార్థులకు కూడా అభినందనలు తెలియజేశారు.

# అసెంబ్లీలో ఎమ్మెల్యే చందర్

- బొగ్గు బ్లాకులన్నీ సింగరేణి సంస్థకే కేటాయించాలి
- ఎన్టీపీసీలో కాంట్రాక్టు కార్మికులకు చట్ట ప్రకారం వేతనాలు చెల్లించాలి
- యాజమాన్యంపై ఫిర్యాదు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బొగ్గు గనులను సింగరేణి కాలరీ సంస్థకు కేటాయించాలని, ఎన్టీపీసీ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు చట్ట ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం అసెంబ్లీలో లేవనెత్తారు. కేంద్ర ప్రభుత్వం 2015 ఫిబ్రవరి 14వ తేదీన పార్లమెంట్‌లో ఎంఎండిఆర్ఎ, మైన్స్ మినరల్స్ డెవలప్‌మెంట్ రెగ్యూలేటరీ అథారిటీ ఒక్క చట్టం తీసుకు వచ్చారని, ఆ చట్టం వలన కేంద్ర ప్రభుత్వానికి కొన్ని ప్రత్యేక హక్కులు కల్పించారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల సింగరేణి సంస్థను కాదని రాష్ట్రంలోని నాలుగు బొగ్గు బ్లాకులను బహిరంగంగా వేలం వేసే ప్రక్రియ తెరపైకి తెచ్చారని ఆయన తెలిపారు. దరిమిలా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి సంస్థను కాదని, నాలుగు బొగ్గు గనులను వేలం వేశారని, ఈ మేరకు ఒక బొగ్గు గనిని ఇతర సంస్థకు ఖమ్మం జిల్లాలోని ఒక బొగ్గు బ్లాక్ కూడా కేటాయించినట్లు ఆయన తెలిపారు. అన్ని హంగులున్న సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

**ఎన్టీపీసీ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు ఒప్పందం ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదు...** ఎన్టీపీసీలో కాంట్రాక్టు కార్మికులకు వేతన ఒప్పందాల ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సంబంధిత కార్మిక శాఖ అధికారుల ఆదేశాలు యాజమాన్యం పాటించడం లేదని ఆయన అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం తగిన చర్యలు చేపట్టాలని కోరారు. అలాగేఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులకు డిపెండెంట్ల సమస్యలు కూడా పరిష్కారం చేయడం లేదని అన్నారు. పలు సమస్యలను పరిష్కారం చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.




# ప్రభుత్వ స్కూల్ స్వీపర్లను రెగ్యులర్ చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** అనేక సంవత్సరాలుగా ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్లను వెంటనే రెగ్యులర్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట గత 25 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వ జిల్లా, మండల పరిషత్ స్కూల్స్‌లో పనిచేస్తున్న స్వీపర్లకు శనివారం సిపిఎం జిల్లా కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.. 25 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటు అన్నారు. బంగారు తెలంగాణలో స్వీపర్ల పట్ల చిన్నచూపు, వివక్ష తగదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్వీపర్లను బేషరతుగా రెగ్యులర్ చేస్తూ, 10వ పిఆర్‌సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.నరేష్, యూనియన్ నాయకులు ఎస్‌డీ అలీం, రమేష్, శంకరయ్య, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# అచీవర్స్ పాఠశాలలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** స్థానిక కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఒకరికి ఒకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కట్టుకుని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేస్తున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సీ.హెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. మన జీవితంలో స్నేహితునిది ఒక ఉన్నతమైన స్థానమని అన్నారు. స్నేహం వలన మన ఆయుష్షు, జీవితకాలం పెరుగుతుందని ఇది శాస్త్రీయంగా నిరూపించబడిందని మరొకసారి గుర్తు చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.పల్లవి మాట్లాడుతూ .. స్నేహితుల దినో త్సవం యొక్క విశిష్టతను ఈ స్నేహితుల దినోత్సవం ఎలా ఆవిర్భ విం చిందో వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సీ.హెచ్.వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ సీహెచ్ పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడు లయన్స్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ప్రమాణ స్వీకారం

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఆదివారం 320జి డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ హనుమండ్ల రాజిరెడ్డి, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఎన్.వెంకటేశ్వర్‌రావు, సింహరాజు కోదండరాములు ప్రమాణస్వీకార కార్యక్రమం కొండ సత్యలక్ష్మి గార్డెన్ నందు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు ముఖ్యఅతిథిగా, లయన్స్ ఆర్గనైజేషన్‌లోని ఇతర పెద్దలు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, బీపీ ఆపరేటర్లు, మధుమేహ పరీక్షల నిమిత్తం గ్లూకోమీటర్లు ఉచితంగా పంచనున్నారు. అలాగే ఈ మధ్య కురిసిన వర్షాలకు గురైన బాధితులకు రూ.వేలు విలువ గల అత్యవసర వస్తువులు లయన్స్ ఇంటర్నేషనల్ అందించిన ఆర్థిక సహాయంతో ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో పాత కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల 100 లయన్స్ క్లబ్స్ సభ్యులు పాల్గొననున్నారు. కొండ వేణుమూర్తి ప్రోగ్రాం కమిటీ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

# అభివృద్ధి అంటే రోడ్లు వేయడం, వీధి దీపాలు పెట్టడం కాదు

**- బిజెపి రాష్ట్ర నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అభివృద్ధి అంటే రోడ్లు వేయడం, వీధి దీపాలు పెట్టడం కాదని బిజెపి రాష్ట్ర నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. ప్రజల జీవితాల్లో ఆర్థిక స్వాలంభన కల్పించడమే అసలైన అభివృద్ధి అని చెప్పారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసిల పేరు చెప్పుకొని కొంత మంది రాజకీయ నాయకులు పబ్బం గడుపు కోవడం సిగ్గు చేటని అన్నారు. సిట్టింగ్, మాజీ ఎమ్మెల్యేలు వారి స్వార్థం, సొంత ప్రయోజనాల కోసమే పని చేసి, పెద్దపల్లి నియోజక వర్గ అభివృద్ధిని మరిచిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల జీవన విధానంలో మార్పు తేలేని నాయకులు అవసరం లేదని హితవు పలికారు. అత్యధిక రైస్ మిల్లులతో నాయకులు అవసరం లేదని హితవు పలికారు. అత్యధిక రైస్ మిల్లులతో దేశంలోనే రెండవ స్థానం, ఇటుక పరిశ్రమలు, ఇసుక మట్టి వంటి ఖనిజ సంపద విపీతంగా ఉన్నా పెద్దపల్లిని అన్ని రంగాల్లో దోచుకోవడం జరిగిందని విమర్శించారు. ఇటీవల బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు బిసిల ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డికి తాకట్టు పెట్టారని అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో ఒకసారి డబుల్ ఇంజన్ సర్కారుకు అవకాశమివ్వాలని ప్రజలను సురేష్ రెడ్డి కోరారు. విద్య, వైద్యం, పారిశ్రామిక విధానం అమలు చేసి ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో నాయకులు మోర మనోహర్, సయ్యద్ ఫయాజ్, కందునూరి ప్రమోద్ కుమార్, ఊనుకొండ తిరుపతి, కల్వల శ్రీనివాస్ రెడ్డి, లింగంపల్లి కరుణాకర్, మోసంపల్లి శ్రీధర్, ఉనుకొండ తిరుపతి, జక్కుల శ్రీకాంత్, తూముల రవితేజ, బాల్త ప్రశాంత్ రెడ్డి తదితరులున్నారు.

# సమస్యల సాధనకై ఎఎన్ఎంల ధర్నా

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చి 9 ఏళ్లు దాటినా ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని తెలంగాణ ఉమెన్ ఎఎన్ఎంల అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గాండ్ల మధురిమ,పడాల మమతలు మండిపడ్డారు.రెండవ ఎఎన్ఎంల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో 3 వేల మందిని అరెస్టు చేసినందుకు నిరసనగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముందు మధురిమ,మమతల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా మధురిమ,మమతలు మాట్లాడుతూ గత 16 ఏళ్లుగా ఆరోగ్య ఉపకేంద్రాల్లో ఒకటవ ఎఎన్ఎం లకు సమానంగా విధులు నిర్వహిస్తున్న,ఉద్యోగ భద్రత లేదని,మమ్మల్ని ఎన్హెచ్ఎం,కాంట్రాక్ట్ ఉద్యోగులని చిన్న చూపు చూస్తున్నారని వాపోయారు.కోవిడ్ సమయాల్లో కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించామని,వివిధ రకాల వైద్య సేవలు అందిస్తున్న మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.జిల్లాలో 19 మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే జీతాలు చెల్లించాలని మీడిదొడ్డి కోమల ప్రభుత్వాన్ని కోరారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సూచనల మేరకు సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్ర రాంచంద్రారెడ్డి నిరసనలో పాల్గొని ఎఎన్ఎంలకు సంఘీభావం తెలిపారు. అనంతరం అధికారులకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు.నిరసన కార్యక్రమంలో సాధుల వసంత,వంగల నీరజ,నేరెళ్ల శోభా రాణి ,విజయ,అరుణకుమారి,మంద స్వరూప,శిరీష,మేరి, లక్ష్మి,మీడిదొడ్డి కోమల, లావణ్య,లత, మల్లీశ్వరి, పూల,కళావతి,సునీత,చిలుకమ్మ,నీరజ,వసంత, సుప్రియ,గణిత,రాజ్యలక్ష్మి,శ్రీశైల తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల ధర్నా... రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు శనివారం రోడ్డెక్కారు. మండల వాప్తంగా 30 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా కార్మికులు గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ, మండల పరిషత్, పంచాయతీ కార్యాలయాల ఆవరణలోని ప్రధాన రహదారిపై ధర్నా-రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మికులకు సంఘీభావంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ధర్నాలో పాల్గొని రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ నెల రోజులుగా పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లయిన లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఊరు లేవక ముందే గ్రామాల్లో ఉదయం లేచిన నుండి మొదలుకుని అన్ని పనులు చేసే పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి అవలంభించడం విచారకరమన్నారు. పంచాయతీ కార్మికుల సమ్మెతో పలు గ్రామాలలో ఎక్కడి చెత్త అక్కడే ఉండి వ్యాధులు ప్రబలే ప్రమాధమున్న, కార్మికుల పట్ల ప్రభుత్వం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తుండడంపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణం కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్శరాములు, నాయకులు లచ్చయ్య, ఏదుల్‌లతో పాటు పంచాయతీ కార్మిక సంఘ నాయకులు షాదుల్, అక్కల అంజయ్య, బరిగేల భిక్షపతి, పందుగ సత్యనారాయణ, భాస్కర్, టేకుమల్ల చిన్నలతో పాటు పటువురు కార్మికులు పాల్గొన్నారు.

## కుభీర్ తహసిల్దార్‌గా ఎం.సోము బాధ్యతల స్వీకరణ

కుభీర్, ప్రభాతవార్త :

కుభీర్ మండల తహసిల్దార్‌గా ఎం.సోము శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన విశ్వంభర్ మంచిర్యాల జిల్లా భీమవరం మండలానికి బదిలీపై వెళ్లారు. సోము ఆదిలాబాద్ జిల్లా బజారత్నూర్ మండలం నుంచి బదిలీగా కుభీర్ తహసిల్దార్‌గా వచ్చారు. ఈ

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సి పాల్ విజయలక్ష్మి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ పొంది, ప్రొఫెసర్‌గా, రిజిష్టర్‌గా కాకతీయ యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్‌గా ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, అధ్యాపకులు ధర్మపురి, కృష్ణమూర్తి, వాణి, శ్రావణ్‌కుమార్, ఆదివిష్ణు, అంజనేయులు, బిక్షమయ్య, మనోహార్, కృష్ణప్రసాద్, విజయ్, మహేష్, శిరీష, ఉమారాణి, శైలజలతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# లైబ్రరీ ఫెస్టివల్‌కు హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ నూ ఢిల్లీలో జరుగుతున్న లైబ్రరీ ఫెస్టివల్‌కు తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రఘువీర్‌సింగ్ మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొప్ప గొప్ప నాయకులు చరిత్రతోపాటు భారత దేశ రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లాంటి వారి ఆశయాలను వాటితోపాటు దేశ చరిత్రకు సంబంధించి అనేక విషయాలు గ్రంథాలయా లద్వారానే దేశ పౌరులకు అవగతమయ్యాయని తెలిపారని చెప్పారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, ప్రముఖులు హాజరయ్యారని తెలిపారు.

# హుజూరాబాద్ వార్త

## యువజన కాంగ్రెస్ మల్యాల మండల అధ్యక్షులుగా సతీష్ రెడ్డి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని రామన్నపేటకు చెందిన నేరెల్ల సతీష్ రెడ్డి ని నియమిస్తూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గుండా మధు ఉత్తర్వులు శనివారం జారీ చేశారు. ఈ సందర్భంగా తన నియమకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యం శంకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## పచ్చి గడ్డి నోట్లో పెట్టుకుని నిరసన తెలిపిన జీపి కార్మికులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికులు జేఏసిగా ఏర్పడి చేస్తున్న సమ్మె శనివారానికి 31వ రోజుకు చేరుకుంది. గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా పచ్చగడ్డి నోట్లో పెట్టుకుని నిరసన తెలిపారు. వారి డిమాండ్లు కనీస వేతనం రూ. 9500, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, 51 జీవోని సవరించాలని, 10 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం ఇలాంటి తదితర డిమాండ్లతో సమ్మె చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అశోక్, కార్యదర్శి రవీందర్ రావు, సంపత్, రవి, రమేష్, రాజన్న, తిరుపతి, మధునయ్య, మొగిళి, ఉమా, మానస, వనిత, కమలమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల శిక్షపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ నాయకులు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట టపాసులు పేల్చి కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు పన్నిన చివరికి న్యాయమే గెలిచిందన్నారు. భారత్ జోడో యాత్రతో దేశ వ్యాప్తంగా రాహుల్‌గాంధీ అదరణ పెరుగడాన్ని జీర్ణించుకోలేని కేంద్ర ప్రభుత్వం రాహుల్‌గాంధీపై అక్రమ కేసులు బనాయించిందని ఆరోపించారు. ఇప్పటికైన ప్రభుత్వం ఇలాంటి చర్యలు మానుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యుడు పర్శరాములు, పట్టణ శాఖ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, నాయకులు ప్రభాకర్, ఒరుగంటి నర్సింహులు, లచ్చయ్య, ఏదుల్, పంతం సురేష్, జంగం రాజులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకున్న వారందరికీ రూ.లక్ష ఇవ్వాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష బిసి బంధు పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న ప్రతీఒక్క అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని విశ్వబ్రాహ్మణ, విశ్వ కర్మ మాతృ సంఘం జిల్లా అధ్యక్షుడు కట్ల రాజానందం కోరారు. శనివారం డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పట్టణంలో నిర్మాణమవుతున్న శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం పనులను వెంటనే ప్రారంభించి, పూర్తి చేసేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం పూర్తి స్థాయి జిల్లా కమిటీని నియమించారు.

# ఎమ్మెల్యే దాసరిని విమర్శించే నైతిక హక్కు లేదు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



స్వార్థం కోసం పార్టీలు మార్చే వ్యక్తులు అభివృద్ధి ప్రదాత పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజక వర్గంలో యువకులకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్‌లతోపాటు వివిధ రంగాలలో యువతకు పెద్ద పీట వేసిన ఎమ్మెల్యేపై వ్యక్తిగత దూషణలు చేయడం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వెళ్తున్న నాయకుల అవివేకానికి నిదర్శనమని అన్నారు. నియోజక వర్గంలో ప్రజలందరికీ ఎవరు ప్రజల మనిషి, ఎవరు కల్లబొల్లి మాటలు చెప్పే మనిషో తెలుసునని, కేవలంరాజకీయంగా మాట్లాడాలి తప్ప వ్యక్తిగత దూషణలు చేయడం సరైంది కాదని అన్నారు. రెండు సార్లు నియోజక వర్గ ప్రజలు ఛీకొట్టిన కాంగ్రెస్ పార్టీలో చలనం లేదని, బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎవరు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేదని వారు అసలు బిఆర్ఎస్ పార్టీ వ్యక్తులే కాదని, ఏనాడు పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రజా బలం ఎంత ఉందో అందరికీ తెలుసునని, కేవలం పార్టీ కార్యకర్తలతో వెళ్లిన వారి వెంబడి ఎంత మంది బిఆర్ఎస్, టిఆర్ఎస్‌కు చెందిన వాళ్లు ఉన్నారో చెప్పాలని అన్నారు. నియోజక వర్గంలో గతంలో ఎన్నడూ చేపట్టనటువంటి అభివృద్ధిని చేపట్టి అభివృద్ధి లక్ష్యంగా శాసన సభ్యుడు ముందుకు వెళ్తున్నారని, మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజక వర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారని, దీన్ని జీర్ణించుకోలేకనే కొంత మంది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఏది ఏమైనప్పటికీ నియోజక వర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్, సింగల్ విండో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్, జూపల్లి సందీప్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు, పారుపల్లి గుణపతి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బోయిని రాయమల్లు, అమ్ముల భూమయ్య, తిప్పారపు దయాకర్, వాహిద్‌లతోపాటు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మా టీచర్లు మాకు కావాలి... మాకు చదువు నేర్పాలి

- టీచర్లను పంపవద్దంటూ విద్యార్థుల నిరసన
- కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన చిన్నారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాట పట్టిన పాఠశాలను, అందులో చదివే పిల్లల భవిష్యత్‌ను కాపాడాలని కోరుతూ కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ఖానుపేట మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దొమ్మటి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారని, అందులో ఇద్దరిని డిప్యూటేషన్ మీద బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులను బదిలీ చేస్తే విద్యార్థులకు ఇబ్బందిగా మారుతుందని పేర్కొంటూ జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. పాఠశాలలో విద్యా బోధన బాగుండటంతో ఈ యేడు గ్రామస్తుల సహకారంతో బడి బాట కార్యక్రమంలో భాగంగా 50 మంది విద్యార్థులను చేర్పించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఇంతలోనే ఉపాధ్యాయులను బదిలీ చేయడంతో వారి చదువు ప్రశ్నార్థకంగా మారనుందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధ్యాయుల బదిలీ నిలిపివే విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని శ్రీనివాస్ కోరారు. అంతకు ముందు ప్లకార్డులతో చిన్నారి విద్యార్థులు కలెక్టరేట్ ముందు ప్రదర్శన చేశారు. ఈ నిరసనలో గ్రామస్తులు నూనె రాజనర్సు, సుద్దాల జగన్, యాదగిరి చంద్రమౌళి, చీరాల గట్టయ్య, పెర్క మోహన్, నీర్ల రాజేష్, సంగ సతీష్, పూరెళ్ల దిలీప్, తిప్పని నరేష్ తదితరులున్నారు.



## సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర మహాసభలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర 16వ కేంద్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి కనకరాజ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక భాస్కర్ రావు భవన్‌లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్‌తో కలిసి ఆయన మాట్లాడారు. సింగరేణి గని కార్మికులకు అనేక హక్కులను సాధించి పెట్టి, అనేక మంది నాయకులు, కార్మికుల కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక యూనియన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాత్రమేనని అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర 16వ మహాసభలు ఆగస్టు 25 నుంచి 27 వరకు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్నాయని, వాటిని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ, ఆసాల రమ, ఇనుముల రాజమౌళి, టి.రమేష్ కుమార్, పదాల కనకరాజు, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, ఎర్రల రాజయ్య, ఆసాల నవీన్, శంకరయ్య, బూడిద మల్లేష్, కల్వల జగన్, జైపాల్ రెడ్డి తదితరులున్నారు.

## నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



భారత జాగృతి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాగృతి నాయకులు వెంకట్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు స్థానిక ప్రధాన చౌరస్తా వద్ద గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా జాగృతి నాయకులు వెంకట్, అందె సదానందం మాట్లాడుతూ ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను చాటిన చెప్పిన ఘనత జాగృతిదేనని అన్నారు. రానున్న రోజుల్లో జాగృతి ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తామని చెప్పారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి పిలుపు మేరకు డిస్ట్రిక్ట్ రీజియన్ చైర్మన్ ఎల్లంకి రాజన్న ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు 600 నోట్ బుక్స్, ప్రకృతి సేవలో భాగంలో 150 మొక్కలు నాటారు. వాసవి క్లబ్ గోదావరిఖని, కెసిజిఎఫ్ కపుల్స్ క్లబ్ పెద్దపల్లి, బృందావనం ఈ క్లబ్ ఎలిగేడు, వనిత క్వీన్స్ క్లబ్ సుల్తానాబాద్, వనిత క్లబ్ గోదావరిఖని, ఎల్లంకి రాజన్న రీజియన్‌లోని ఆరు క్లబ్‌లు నోట్ బుక్స్ పంపిణీ చేసి, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జోన్ చైర్మన్లు బాదం వాణి, అల్లంకి లింగమూర్తి, కాసం సత్యనారాయణ, యాంసాని రమాదేవి, నల్లమాచు హరిప్రసాద్, అనంతుల రాజశేఖర్, రామిడి రవీందర్, పల్లెర్ల క్రిష్ణ, కేశెట్టి విక్రమ్, అంకి హరీష్ కుమార్, పాలడుగు ఆంజనేయులు, సాయి, కొమురవెల్లి కళావతి, కొమురవెల్లి భాస్కర్, పల్లా శ్రీనివాస్, వొల్లాల రాజు, శ్రీనివాస్, రమేష్ తదితరులున్నారు.

## పంచాయతీ కార్మికుల బిక్షాటన

చందుర్తి, ప్రభాతవార్త.



తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షలు కొనసాగు తున్నాయి. ఈ దీక్షలు శనివారంతో 31వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కార్మికులు జోగాపూర్ గ్రామంలో బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం మండల అధ్యక్షులు మామిడి నరేష్ మాట్లాడుతూ గతంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కార్మికులు గంధం ప్రదీప్, పోతు రాజేశం, వాసం కిరణ్ కుమార్, గంగాజల, వజ్రమ్మ, పంచాయతీ కార్మికులున్నారు.




## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

వకీలుపల్లి గని కాన్ఫరెన్స్ హాల్‌లో గైర్హాజరు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు గని అధికారులు శుక్రవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రాజెక్ట్ అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాగాల వల్ల కుటుంబం ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా పిల్లల భవిష్యత్ బాగుండదని, కంపెనీ నియమ, నిబంధనలను అనుసరించి, క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. కౌన్సెలింగ్‌కు 22 మంది గైర్హాజరు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో హాజరై సమస్యలను తెలియజేసి, ఇక ముందు గైర్హాజరు లేకుండా విధులకు హాజరవుతామని తెలిపారు. కార్యక్రమంలో గని మేనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, పిట్ సెక్రటరీ మల్లికార్జున్, గైర్హాజరు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఎర్ర సావిత్రి, ఎన్గల్ గ్రామానికి చెందిన గుంటి గంగాధర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం పంపిణీ చేశారు. సావిత్రికి 59వేల రూపాయలు, గుంటి గంగాధర్‌కు 19వేల రూపాయల చొప్పున చెక్కులు మంజూరు కాగా, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు కృషి చేసిన శాసన సభ్యులు రమేష్‌బాబు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లబ్ధిదారుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లింగంపల్లి సత్తయ్య, మ్యాకల పర్శ రాములు, ఎంపిటిసి మాదాసు కవిత ప్రసాద్, ఉప సర్పంచ్ పులి మంజుల మనోహర్, నాయకులు కుసుంబ జనార్దన్, నల్మాస్ వెంకట రెడ్డి, బొజ్జ దేవరాజు, బొజ్జ తిరుపతి, గసికంటి ప్రవీణ్, జవ్వాజి వెంకటేష్, అనిల్ తదితరులున్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో చింతకుంట మల్లేశంకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్‌తో శనివారం మృతి చెందింది. మల్లేశం తన పొలం వద్ద ఎద్దును తీసుకొని పత్తిలో దున్నడానికి వెళ్తున్న సమయంలో అప్పటికే కరెంట్ పోల్‌కు వెళ్లే వైర్ తెగిపడిపోయింది. అది గమనించని, రైతు అటు నుంచి వెళ్లడంతో ఎద్దుకు వైర్ తగిలి కింద పడిపోయింది. కింద పడిపోవడంతో వెంటనే దగ్గరలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ని ఆఫ్ చేయడానికి రైతు వెళ్లాడు. అప్పటికే ఎద్దు చనిపోయింది. చనిపోయిన ఎద్దు విలువ సుమారు లక్ష వరకు ఉంటుందని రైతు తెలిపాడు. విషయం తెలుసుకున్న చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు సంఘటన స్థలాన్ని సందర్శించారు. వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, సెస్‌చైర్మన్ చిక్కల రామారావు సహకారంతో సెస్ సంస్థ ద్వారా బాధిత రైతును అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, సర్పంచ్ రాపెల్లి గంగాధర్, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు మారాటి మల్లిక్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్, సెస్ సిబ్బంది శంకర్, రవీందర్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆలయ కమిటీ కార్యవర్గం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో శ్రీ మహాలక్ష్మి ఆలయ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా బాశెట్టి భాస్కర్, ఉపాధ్యక్షులుగా రాజురి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా చిలుముల గోపాల స్వామి, కోశాధికారిగా అవిర్నేని సతీష్, మేడిశెట్టి రాములును ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ మహాలక్ష్మి ఆలయ అభివృద్ధి కృషి చేస్తామని అన్నారు. నూతన ఆలయ కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు పులి సత్యం, సిరికొండ శ్రీనివాస్, పిట్టల బాబు, గొట్టె ప్రభాకర్, కత్తి తిరుపతి, డాక్టర్ రాజలింగం తదితరులున్నారు.

# సాధారణ భవిష్య నిధి (జిపిఎస్)పై ఉన్న ఆర్థిక ఆంక్షలను తొలగించాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ జెడ్పి జిపిఎఫ్ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట శనివారం టిపిటిఎఫ్ నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ మాట్లాడుతూ సుమారు 1000 కోట్ల రూపాయలు 33 జిల్లాల జిల్లా పరిషత్‌లలోని జిపిఎఫ్‌లలో మిస్సింగ్ క్రెడిట్స్‌గా ఉన్నాయని, ఇట్టి నిధులను సరిచూచి ఉపాధ్యా యుల ఖాతాలలో జమ చేయవలసి ఉందని, సాధారన భవిష్య నిధిపై ఉన్న ఆర్థిక ఆంక్షలు తొలగించాలని, మంజూరు చేయబడి పెండింగ్లో ఉన్న లోన్లు, ఫార్ట్ ఫైనల్, ఫైనల్ పేమెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని, 2006 నుండి 2022 వరకు జెడ్పి జిపిఎఫ్ లకు ప్రభుత్వం చెల్లించవలసిన వడ్డీ బకాయిలు సుమారు 2700 కోట్లు రూపాయలు వెంటనే విడుదల చేయాలని 2006 నుండి నేటి వరకు మరణించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బూస్టర్ స్కీమ్ నిధులను విడుదల చేయాలని, లోన్లు, పార్ట్ ఫైనల్ , ఫైనల్ పేమెంట్స్ మంజూరు చేసిన వెంటనే వ్యక్తిగత ఖాతాల నుండి అట్ట సొమ్మును తగ్గిస్తున్నారు. కానీ జమ చేయడానికి సుమారు 6 నుండి 12 నెలల కాలం పడుతుంది. ఈ మధ్య కాలానికి వడ్డీ లెక్కించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. తదనంతరం డిమాండ్లతో కూడిన మెమోరాండం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి రామానుజాచార్యకు అందించడమైంది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రామచంద్రం, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతియాదవ్, జిల్లా ఉపాధ్యాక్షులు కూరగాయల చంద్రశేఖర్, ఎడ్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# మత్స్య కార్మిక సంఘ లెక్కలు చూపెట్టని అధ్యక్షుడిపై అసహనం

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా 2017లో ఎన్నికైనప్పటి నుండి 2022 వరకు గల లెక్కలు చూపెట్టడం లేదని, కార్యవర్గ సమావేశాలు నిర్వహించడం లేదని, దాదాపు 250మంది మత్స్య కార్మికుల వద్ద నుండి సభ్యత్వం రూ: 6,25,000 వసూలు చేసుకొని స్వంతానికి వాడుకొని, ఇప్పటి వరకు నూతన సభ్యత్వాలు ఇవ్వలేదని, సంఘ భవన నిర్మాణం నిమిత్తం సంఘం నుండి 3లక్షల రూపాయలు తీసుకొని నేటి వరకు సంఘ భవన నిర్మాణం పూర్తి చేయలేదని, జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పదవి కూడా తనకు తానే స్వయంగా ప్రకటించుకొని నాయకుడిగా చలామణి అవుతున్న కూనచ్చుల మహేందర్ వేసిన లక్ష్మి నరసింహ చేపల టెండర్‌ను కూడా రద్దు చేయాలని కోరుతూ మత్స్య కార్మిక సంఘ నాయకులు చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఇట్టి విషయంపై రాష్ట్ర మత్స్యశాఖ కమీషనర్ హైదరాబాద్ గారికి కూడా ఫిర్యాధు చేయబోతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట సతీష్, గందె



రమేష్, గౌరవేని కనుకయ్య, సుతారి కనుకయ్య, కూన రాజయ్య, గట్టు ప్రశాంత్, సమ్మయ్య, కూన తిరుపతి, గట్టు రంజిత్, కూన సురేష్, కూన వెంకటేష్, అనిల్, కూన క్రిష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే తొలి రక్షణ

రామగిరి-ప్రభాతవార్త



బిడ్డకు తల్లిపాలు శ్రేయష్కరమని, తల్లిపాలలో రోగనిరోధకశక్తి ఎక్కువగా ఉంటుందని, పుట్టిన బిడ్డకు తొలి రక్షణ తల్లిపాలేనని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రజిత అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో అంగన్‌వాడీ టీచర్స్ సుగుణ, లావణ్య ఆద్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు ముర్రిపాల ప్రాముఖ్యతపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోండవేన ఓదెలు యాదవ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రజిత పాల్గొని వారు మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు అన్ని రకాలుగా ఎదిగేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అంతే కాకుండా తల్లిపాలు పిల్లలకు రోగనిరోధకశక్తిని పెంచుతాయని, బిడ్డ పుట్టిన మూడుగంటల్లో ముర్రుపాలు తాగించాలని అన్నారు. బిడ్డ భవిష్యత్తు, ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ఉపయోగపడతాయని, కాబట్టి బిడ్డ పుట్టినప్పటినుండి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా, బలంగా ఉండాలంటే పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని గర్భిణీలు, తల్లులు అంగన్‌వాడీ సెంటర్ ద్వారా తీసుకోవాలని కోరారు. అదేవిధంగా తల్లిపాల వారోత్సవాల నిర్వాహణ ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం అక్షరాబ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యురాలు నవ్యశ్రీ, కార్యదర్శి సంతోష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గద్దల శంకర్, సీఏ సునీత, ఆశా వర్కర్ తులసి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేష్ మరియు తల్లులు, గర్భిణీలు, కిషోరబాలికలు, బాలింతలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు మద్ధతు తెలిపిన బిజెపి నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని చేస్తున్న నిరవధిక సమ్మె 31వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు జూలపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ సందర్శించి, సమ్మెకు సంఘీభావం తెలిపారు. అనంతరం కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె న్యాయమైనందని, వారి డిమాన్డలను, హక్కులను వెంటనే నెరవేర్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51ని సవరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 19500 రూపాయలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టే సమ్మెకు, పోరాటాలకు బిజెపి తరుపున పూర్తి మద్ధతు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎండి. ఖాజా, వైద్య సంపత్ కుమార్, ఆసంపల్లి బాణయ్య, చిప్ప సత్యం, ఎండి. అఫ్సర్, రెడ్డి మల్ల నగేష్, వేల్పుల భాస్కర్, బద్రి లక్ష్మణ్, అమరగాని పురుషోత్తం, తుమ్మ మధు, శ్రీరాముల స్వప్న, మల్లారపు లత, బిజెపి నాయకులు అమరగాని ప్రదీప్ గౌడ్, తీగల అశోక్ గౌడ్, మెరుగు కనకయ్య, బుర్ర సతీష్ గౌడ్, వీరగోని కిరణ్ గౌడ్, బొట్టు శేఖర్ గౌడ్ తదితరులున్నారు.

# నింధితులను కఠినంగా శిక్షించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

గత నెలలో మామడ మండలం న్యూసాంగ్వీ గ్రామానికి చెందిన గుర్రం రాజు ముదిరాజ్(23) అనే వ్యక్తిని కొందరు పథకం ప్రకారం 21వ తేదిన అర్ధరాత్రి సమయంలో హత్య చేశారని, హత్యచేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని ముదిరాజ్ మహాసభ నిర్మల్ జిల్లా యువత విభాగం అధ్యక్షులు పాతర్ల హరీష్ ముదిరాజ్, గౌరవాధ్యక్షులు చిన్నయ్య ముదిరాజ్‌లు డిమాండ్ చేశారు.




# వీణాధరిలో స్నేహితుల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో స్నేహితుల దినోత్సవాన్ని అత్యంగా ఘనంగా నిర్వహించారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టి స్వీట్లను పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ స్నేహం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. అంతేకాకుండా స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకోవడం అనేది వ్యక్తుల మద్య స్నేహం, సానుభూతి, అవగాహనను పెంపొందిస్తుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యమైన ప్రతిష్టాత్మకమైన ఆచారంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గోన్నారు.

# సిద్దార్థ పాఠశాలలో ప్రమాణ స్వీకారం

చొప్పదండి ప్రభాతవార్త:




పట్టణంలోని సిద్దార్థ పాఠశాలలో నిర్వహించిన పాఠశాల ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి పాల్గొని నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొన్న వారందరూ ప్రతిభ కలవారేనని, ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని తెలిపారు. ఎవరైతే తాము సమర్దవంతంగా తమ బాద్యతలు నిర్వహించగలిగే సమర్ధత కనబరుస్తారో వారిని తప్పకవిజయం వరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెడ్‌బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్‌బాయ్, స్పోర్ట్స్ గర్ల్‌లకు విజయ సూచికంగా బ్యాడ్జిలను జెండాలను ఆయన స్వయంగావారికి అందజేశారు. ఈ విజయం ఇంతటితో ఆగిపోకుడదని భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదిగి దేశానికి సేవ చేయాలని తమ పాఠశాల విధులను గురుతర బాద్యతలను గుర్తు చేశారు. సాంస్కృతిక కార్యక్రమంలో బాగంగా చేసిన విద్యార్థుల బృందనృత్యం అందరికి అకట్టుకుంది. అనంతరం వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు తమ మార్స్‌ఫాస్ట్‌తో అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్‌రెడ్డికి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కో ఆర్డినేటర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# గృహ లక్ష్మి పథకంకు దరఖాస్తు చేసుకోండి

కోనరావుపేట, ప్రభాతవార్త



కోనరావుపేట మండలంలో అర్హులైనా వినియోగదారులు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ చంద్రయ్య గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి గృహ లక్ష్మి దరఖాస్తులను ఎంపీడీవో ఆఫీస్‌లో స్వీకరించ పడుతున్నాయని, చివరి గడువు 10 వరకు ఉందన్నారు. అర్హులైనా వినియోగదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో పూర్తిగా ఇల్లు నిరుపేదలకు ఈ పథకం వరిస్తుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు కావాల్సిన పత్రాలు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ల్యాండ్ పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకంతో పాటు దరఖాస్తు ఫారం పూర్తి చేసి, ఎంపీడీవో ఆఫీస్‌లో అందజేయాలన్నారు. ఏమైనా సందేహాలుంటే నేరుగా కార్యాలయంలో సంప్రదించాలని ఎంపీపీ కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణలు ఉన్నారు.

# ప్రజాస్వామ్యం గెలిచింది..

**- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జైలు శిక్షపై సుప్రీం కోర్టు స్టే విధించడాన్ని హర్షిస్తూ తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మునిగల రాజు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు బీజేపీ ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కే ప్రయత్నాలు బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేస్తున్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెంపపెట్టని అన్నారు. రానున్న రోజుల్లో కూడా రాహుల్‌గాంధీకి న్యాయమైన తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ నైతిక విజయమంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, టౌన్ ప్రెసిడెంట్ నెరేళ్ల నరసింగం, రైతు సెల్ అధ్యక్షుడు పొన్నాల పర్శరాం, మోర లక్ష్మీరాజం, ప్రతాపరెడ్డి, సత్యనారాయణ, సుద్దాల శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, హ్యుమన్‌రైట్స్ జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల భరత్, శ్యామ్, తిరుపతి, యోగి తదితరులు ఉన్నారు.



# వేములవాడ వార్త

## శుభోదయ పాఠశాలలో మొక్కలు నాటిన ఎస్ఐ వెంకటేశ్వర్లు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హరితహారంలో భాగంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 24 శాతం ఉన్న అడవులను 33 శాతం పెంచడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. నాటిన మొక్కలను ప్రతిఒక్కరూ కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రావు, సుమలత, పిటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నాయకుల జన్మదిన వేడుకలు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ పార్టీ నేతలు అరకుటి మహేష్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్‌ల జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం సిరిసిల్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, కేటీఆర్ పీఏ గన్‌రాజ్, పెద్దూరు ప్యాక్స్ చైర్మన్ కిషన్ యాదవ్, యాదవ సంఘం ఎన్నారై అధ్యక్షుడు అరకుటి మల్లేశం యాదవ్, సర్పంచులు రంగయ్య, అవినాష్‌రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, అనిల్‌రెడ్డి, జవహర్‌రెడ్డి, శ్రీనివాస్‌య ఆదవ్, చీమల ప్రశాంత్ యాదవ్, బాబు, సంజీవ్, బుస్స లింగం, చిరంజీవి, అనిల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారులకు ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. ఈ చెక్కును మంజూరు చేసిన మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బండి జగన్, వార్డు మెంబర్లు లక్ష్మి, లక్ష్మణ్, సీనియర్ నాయకులు కోడం సంధ్యారాణి, శ్రీకాంత్‌రెడ్డి, మహేష్, అనిల్, కనకరాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## టిజిపిఈటిఏ ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి శ్రీనివాస్



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**
తెలంగాణ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాజన్న సిరిసిల్ల ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి శ్రీనివాస్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రమేష్ శ్రీనివాస్‌ను సన్మానించారు. వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడాలని కోరారు. నాంపల్లి శ్రీనివాస్ వేములవాడ గర్ల్స్ హైస్కూల్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దువ్వాటి రవికుమార్, ఉపాధ్యక్షులు సంధ్యారాణి, కోశాధికారి శ్యాంసుందర్, కార్యవర్గ సభ్యులు కుంట శ్రీనివాస్, నరేష్, పర్శరాం, రమేష్, రాజు, రాజశేఖర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధింటే ఏంటో చూపిస్తా

**- టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
రానున్న శాసన సభ ఎన్నికల్లో తెలంగాణ లేబర్ పార్టీ నుంచి రామగుండం అభ్యర్థిగా తాను బరిలో ఉంటానని, ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధంటే ఏంటో చూపిస్తానని టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత అనేక రాజకీయ పార్టీలను గెలిపించారని, కానీ ఎవరూ కూడా రామగుండం నియోజక వర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని, కాంగ్రెస్ దళితులను, పేదలను ఓటు బ్యాంకుగా వాడుకొని మోసం చేసిందని, బిజెపి మతం, కులం పేరుతో రాజకీయాలు చేసిందని అన్నారు. సమావేశంలో నాయకులు అల్లెపు తిరుపతి, కన్నం భాను చందర్, చెరుకు షైడి, మంద మొగిలి, కుమారస్వామి, జక్కం కవిత, పందెం రాధ, నూనె కనకలక్ష్మి, పొన్నం రజిత, పెండ్లి కుమారి, పద్మ, అరకోటి రజిత, రాజేశ్వర్, మహేందర్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన దుబ్బాక రమేశ్



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన చెప్యాల చంద్రయ్య కుటుంబానికి స్థానిక ఎంపిటిసి బైరెనేని రాము ద్వారా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్ 5 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థికసాయం అందజేసిన రమేష్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శ్రీను, చెప్యాల కనకయ్య, చెప్యాల దేవయ్య, బాబుపాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన మడ్డి అశోక్ ఇటీవల అనారోగ్యానికి గురై, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు 13500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కు మడ్డి అశోక్‌కు మంజూరు కాగా, శనివారం ముత్తారం మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అందజేశారు. కార్యక్రమంలో ముత్తారం మండల మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు వాజీద్ పాషా, మచ్చుపేట గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు దుండె రాజేశం, రాజేందర్, నగునూరు మల్లయ్య, తిరుమల రాజు, పంజాల తిరుపతి, మడ్డి శంకరయ్య, రేపాల అశోక్, యూత్ వైస్ ప్రెసిడెంట్ అలిశెట్టి మహేష్, యూత్ సభ్యులు అలిశెట్టి హరీష్, పోలుదాసరి రమేష్ తదితరులున్నారు.

## వరకట్నంతో భవిష్యత్‌లో కుటుంబాల మధ్య గొడవలు



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
వరకట్నంతో భవిష్యత్‌లో కుటుంబాల మధ్య గొడవలు ఏర్పడుతాయని అదనపు జిల్లా న్యాయమూర్తి టి.శ్రీనివాస రావు అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ అధ్యక్షత సంజయ్ నగర్‌లో వరకట్న నిర్మూలనపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరకట్న నిర్మూల చేయాలని, ఎవరు తమ పిల్లలకు కట్నాలు తీసుకోరాదని, వరకట్నాలు తీసుకోవడం వల్ల గొడవలు ఏర్పడుతాయని, ప్రజలందరూ క్షమాగుణం కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమశిక్షణగా పెంచాలని, వారి కదలికలపై ఎప్పుడూ గమనించాలని సూచించారు. అనంతరం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్ ద్వారా 100 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, కోర్టు ఎఓ శ్రీనివాస రాజు, సిబ్బంది శ్రీధర్, శంకర్, న్యాయవాదులు పాత అశోక్, సదన్ కుమార్, వైద్యులు సుమన్, రామలక్ష్మి, వైద్య సిబ్బంది, ప్రజలున్నారు.

# వరదల్లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించండి

## - మంత్రులకు వినతిపత్రం అందించిన చల్లా

మంథని - ప్రభాతవార్త

ఇటీవలి భారీ వర్షాలు వరదల మూలంగా మంథని నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో రైతులు వేసుకున్న పంటలు దెబ్బతిన్నాయని అదేవిధంగా పలు గ్రామాల్లో ఇండ్లు నేలకొరిగాయనిన వీరికి ప్రభుత్వం అండగా ఉండేవిధంగా ఆదుకోవాలని ఈ సమస్యను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పలువురు మంత్రులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్ కలసి వరదల్లో నష్టపోయిన పలువివరాలతో కూడిన నివేదికను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు భారీవర్షాల మూలంగా మంథని నియోజకవర్గంలోని ఓడేడ్, అడవిశ్రీరాంపూర్, సోమన్‌పల్లి, నాగెపల్లి, స్వర్ణపల్లి, వెంకటాపూర్, గోపాల్‌పూర్, ఆరెంద, మంథని, చిన్నఓదాల, పెద్దఓదాల, తాడిచెర్ల,, చిన్నతూండ్ల, పెద్దతూండ్ల, వల్లెంకుంట, పీవి నగర్, ఖమ్మంపల్లి, దామెరకుంట, గ్రామాల్లో పంటనష్టంతో పాటు ఆస్థినష్టం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పక్షపాతి కావటంతో రైతులకు



ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసు_ుందన్నారు. అదే నమ్మకంతో ప్రస్తుతం వరదల్లో నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. ఆయన వెంట రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, ఓడేడ్ సర్పంచ్ బక్కారావు, ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేశ్, విలాసాగర్ సర్పంచ్ జనగామ రమాదేవి నర్సింగారావు, ఇబ్రహీంపల్లి సర్పంచ్ ద బ్బెట సరోజన రాజేశ్, జీలపల్లి సర్పంచ్ మల్లిక సత్యనారాయణ, చిల్లపల్లి ఎంపిటిసి రాజయ్య, మహాముత్తారం పిఏసిఎస్ డైరక్టర్ అల్లాఉద్దీన్, ఉపసర్పంచ్ దేవునూరి బాను తదితరులు ఉన్నారు.

# రాజారంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రాజారం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టతపై తల్లులు పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను అందించాలని పోతారం ఏఎన్ఎం శైలజరాణి తెలిపారు. ఈ సందర్భంగా గర్భవతులకు సీమంతాలను, చిన్నారులకు అక్షరం దోషాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతారం ఉప కేంద్రం వైద్యాధికారి రాధతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో శనివారం హన్మకొండ లక్ష్మినరసింహ ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. శిబిరానికి గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి వైద్య సేవలు తీసుకోగా వైద్యులు, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలతో పాటు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల అనూష, బాలవికాస మేనేజర్ పబ్బు సులోచన, వైద్యులు హర్షిత, నిఖిత, పిఆర్‌ఓలు సుభాష్, మౌని పాషా, రాజేష్, కో ఆర్డినేటర్ సంధ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గండి కొట్టిన రోడ్డుపై రాకపోకలు షురూ....

మల్యాల, ప్రభాత వార్త:



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మల్యాల మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ నుండి బైపాస్ దారికి వెళ్ళే రోడ్డుకు వరద ఉధృతి పెరగడంతో నీటిని మళ్ళించేందుకు గండి కొట్టిన రోడ్డుపై తిరిగి రాకపోకలు షురూ అయ్యాయి. వరద ఉధృతి తగ్గి సమీప ఒర్రె నుండి నీరంతా గండి పడి ఈ ప్రాంతం నుండి ప్రవహించి పోవడంతో రాకపోకలు పునరుద్దరించేందుకుగాను మేజర్ పంచాయతీ సర్పంచ్ సుదర్శన్ రోడ్డు మరమ్మత్తు జరిపించారు. దీంతో ఈ రోడ్డుపై యధావిధిగా రాకపోకలు మొదలయ్యాయి. ఇదిలా ఉండగా ఈ రోడ్డు మార్గంలో నీటి ప్రవాహ ఉధృతిని తట్టుకునే విధంగా శాశ్వతమైన నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్

ఓదెల, ప్రభాత వార్త:



తెలంగాణ ఉద్యమకారుల గురించి ప్రత్యేకించి మాట్లాడిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్యయాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ శాసన సభలో శనివారం వరంగల్ జిల్లా కేంద్రానికి చెందిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఎం కేసీఆర్ విన్నవించగా వారి విన్నపానికి సిఎం సానుకూలంగా స్పందిస్తారని ఆశీస్తున్నామని, తక్షణమే ఉద్యమకారుల సంక్షేమ బోర్డుతో పాటు ఉద్యమకారులకు పింఛన్, హెల్త్ కార్డులు, అన్నివిధాల సౌకర్యాలు కల్పించాల్సిందిగా కోరినందుకు ఎమ్మెల్యే కి మా పెద్దపల్లి ఉద్యమకారుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మంథని వార్త

# నూతనంగా వచ్చిన ఆర్డీవో, తాహసీల్దార్‌ను సన్మానించిన అన్ని పార్టీల నాయకులు

మంథని - ప్రభాతవార్త



మంథని రెవెన్యూ డివిజనల్ అధికారిగా వి.హనుమ నాయక్, మంథని తాహసీల్దార్‌గా డి.రాజయ్య నూతంగా పదవిభాధ్యతలు స్వీకరించగా వారిని శనివారం మండంలంలోని అన్ని పార్టీల నాయకులు కలిసి సన్మానించారు. ఈ సందర్బంగా నూతనంగా భాద్యతలు స్వీకరించిన అధికారులు మాటా్లడుతూ తమకు అన్ని పార్టీల నాయకులు, ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, మాచిడి సత్యనారాయణగౌడ్, కాంగ్రెస్ నాయకులు అయేషా ఫాతిమా, రావికంటి సతీష్, కుడుదలు వెంకన్న, సిపిఎం నాయకుడు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ నాయకుడు ఆర్ల సందీప్, టిడిపి నాయకులు మెండె రాజయ్య, బిజెపి నాయకుడు శంకర్ తదితరులు ఉన్నారు.

# ఈనెల 8న మహాలక్ష్మి అమ్మవారి చీరల వేలం

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని మహిమాన్వి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఈనెల 8న భక్తులు అమ్మమవారికి సమర్పించిన చీలను వేలం పాటలో విక్రయించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మార్పాక చంద్రకళ రమేష్, మేనేజర్ రాజ్‌కుమార్, డైరక్టర్లు పోతరాజు వెంకటలక్ష్మి సమ్మయ్య,, బత్తుల విజయలక్ష్మి, నీలం రమేశ్, కాయితోజు సమ్మయ్య, బడికెల శ్రీనివాస్, కొత్త బాలయ్య తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం 1గంట వరకు ఆలయానికి వచ్చి చీరలను కొనుగోలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పక్షాన అసెంబ్లీలో గళమెత్తిన శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



గత నెల రోజులనుండి న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మెచేస్తున్న రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల పక్షాన శనివారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అసెంబ్లీలో గళమెత్తి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చాడు. ఈ సందర్బంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికులను కేటగిరి వారీగా రెగ్యులర్ చేయాలన్నారు. గ్రామపంచాయతీలోల పనిచేస్తున్న కారోబార్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్స్, సఫాయి కార్మికుల మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేసి వారిని రెగ్యులర్ చేయాలని అదేవిధంగా వారికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిదిరిగా సౌకర్యాలు కలి ్పంచాలన్నారు. దీనిపైన ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

ధర్మపురి వార్త

## గృహ లక్ష్మి లబ్ధిదారుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

**మల్యాల, ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధిపొందుటకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మల్యాల ఎంపిడివో వెంకటేశం కోరారు. ధరఖాస్తుదారులు తమ ఆధార్, రేషన్, కులం, ఆదాయం ఇంటికి సంబంధించిన ధృవీకరణ పత్రాలతో ఈనెల 10లోగా మల్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో అందజేయాలని తెలిపారు. దరఖాస్తుదారులు సమర్పించిన వాటిపై ఈనెల 20న ఫీల్డ్ ఎంక్వైరీ, 25న మంజూరు కు సంబంధించిన తుది కసరత్తు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# రైతు బాంధవుడు సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో శనివారం రైతు బాంధవుడు, తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం, తెలంగాణ సిఎం కేసీఆర్ రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేసినందుకు కోరపల్లి గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఎంపిటిసి మమత మోహన్ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి రైతులందరూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమ రాజయ్య, ఉప సర్పంచ్ ఒడెలు యాదవ్, కోరపల్లి మాజీ ఎంపిటిసి తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు పింగిలి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ పోల్సాని సత్యనారాయణ రావు, కో ఆప్షన్



మెంబర్ బండ వెంకన్న, గిరవేన సతీష్, గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు, రైతు నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పైన అవగాహన

**సూర్యాపేట, జనవరి 05,ప్రభాతవార్త:**

సూర్యాపేట పట్టణం లోని జిల్లా ఎస్పీ శ్రీ యస్ రాజేంద్ర ప్రసాద్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గౌరవ అడిషనల్ ఎస్పీ శ్రీ మేక నాగేశ్వరరావు గారు, షీ టీమ్స్ ఇన్చార్జి సూర్యాపేట డిఎస్పి పరికే నాగభూషణం ఆధ్వర్యంలో సూర్యాపేట షీ టీం ఎస్సై బాలు నాయక్ ,కొత్త కలెక్టరేట్ కార్యాలయం దగ్గర లో భవిత జూనియర్ కళాశాల లో షీ టీమ్స్, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు మరియు పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా కళాశాల విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యులుగా సూర్యాపేట షీ టీం ఎస్సై బాలునాయక్ గారు, సభ్యులు హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి గారు మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి గారు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, నాగార్జున,కృష్ణ, విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి.

**సూర్యాపేట, జనవరి 05,ప్రభాతవార్త:**

'.ప్రజల సమస్యల లక్ష్యంగా పటేల్ రమేష్ రెడ్డి గడప గడపకు29వ వార్డులో బైరు మహేష్ మరియు కుంచం రమేష్ మరియు అద్వర్యంలో కొనసాగుతున్న నాలుగో రోజు గడప గడపకు కాంగ్రెస్ పార్టీదశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డిసూర్యాపేట నియోజకవర్గ పరిధిలో పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలిజిల్లా కేంద్రంలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మహిళా జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయడంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి విఫలమయ్యారు రుణమాఫీ పేరుతో కొత్త డ్రామాకుల తెర లేపిన సీఎం కేసీఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిధులు నియామకాలు నీరుగారిపోయాయిపేట అభివృద్ధిపై చర్చకు మంత్రి సిద్ధమని సవాల్ప్రజా సమస్యలు తెలుసుకునేలా మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఏనాడైనా వార్డుల పర్యటించాడ. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 4000రూపాయలు పింఛన్లు,మహిళలకు 500రూ.వంట గ్యాస్, అదే విధంగా అర్హులు అయినా నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గోనారు.

## డ్రాప్అవుట్స్‌కు సార్వత్రిక విద్య వరం

**త్రిపురారం,5ఆగష్టు,ప్రభాతవార్త:**

చదువు మధ్యలో మానివేసిన వారికి సార్వత్రిక విద్య(ఓపెన్‌స్కూల్) వరం లాంటిదని చెన్నాయిపాలెం జెడ్పి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు నందిపాటి గోపి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ఓపెన్ టెంత్,ఇంటర్ ప్రవేశాలపై అవగాహన కల్పించేందుకు సొసైటీ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ సహాయ సమన్వయకర్త దశరథ నాయక్‌తో కలిసి మాట్లాడుతూ విద్యాశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ తరగతులు, ఫలితాలు రెగ్యులర్ విద్యార్థులతో సమానమన్నారు. అంగన్వాడీ ఆయాలు,విఏఓలకు,4వతరగతి ఉద్యోగులకు పదోన్నతులకోసం ఈ ధృవపత్రాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఉపాద్యాయులుసైదులు, మక్లానాయక్, నరసింహస్వామి, శ్రీనివాస్,శ్రీదేవి, దుర్గామల్లేశ్వరి,జ్యోతి,తిరుపతమ్మ, పాల్గొన్నారు.

## నీడ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



నీడ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని రామగుండం ట్రాఫిక్ సిఐ టి.ప్రవీణ్ కుమార్ అన్నారు. నీడ ఆరోగ్యమస్తు పథకంలో భాగంగా నిరుపేద అనారోగ్య బాధితులకు 521 రూపాయల పెన్షన్‌ను శనివారం రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ సిఐ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నిరుపేదలకు, అన్నార్థులకు, అనాథలకు అండగా ఉండాలని అన్నారు. సమాజ సేవ మనందరి బాధ్యతని గుర్తు చేశారు. నీడ స్వచ్ఛంద సంస్థ ద్వారా నిర్వహకులు పల్లెర్ల రమేష్ గౌడ్ అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన కళాకారులు

**ముత్తారం, ప్రభాతవార్త.**



పెద్దపల్లి జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ముత్తారం మండలానికి చెందిన కళాకారులు హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శనివారం కలిశారు. మొదటి విడతలో తెలంగాణ సంస్కృతిక శాఖలో తమకు కళాకారులుగా ఉద్యోగాలు రాక అన్యాయం జరిగిందని ఆమె వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడతలోనైనా తమకు ఉద్యోగం కల్పించి, న్యాయం చేయాలని ఈ సందర్భంగా కల్వకుంట్ల కవితను కళాకారులు కోరారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తప్పక న్యాయం చేస్తుందని, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని వారికి ఆమె హామీ ఇచ్చారని కళాకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు దుబాసి శ్రీనివాస్, పులిపాక బానయ్య, గాజుల రమేష్, వడ్లకొండ రవి కుమార్, పాల శంకర్, బందెల సంపత్, ఐతోజు రాజు, బియ్యాని తిరుపతి, వడ్లకొండ సదానందం తదితరులున్నారు.

## గృహ లక్ష్మి లబ్ధిదారుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

**ఓదెల, ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధిపొందుటకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఓదెల మండల తహశీల్దార్ బి. యాకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తుదారులు తమ ఆధార్, రేషన్, కులం, ఫోటోలు, ఆదాయం ఇంటికి సంబంధించిన ధృవీకరణ పత్రాలతో ఈనెల 10లోగా తహశీల్దార్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

## పిట్టల ఎల్లయ్యపల్లిలో ఆత్మహత్య చేసుకున్న మహిళ

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామానికి చెందిన అన్నవేని ప్రమీల(62) భర్త పెద్ద కనకయ్య అనే మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కాగా తన ఇద్దరి పిల్లలకు రేచీకటి ఉన్నదనే మనోవేదనతో తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నదని ఆమె భర్త పెద్ద కనకయ్య పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ కు తెలపగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## క్వార్టర్ల కౌన్సెలింగ్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



ఓసిపి 2, ఎఎల్‌పి, జిడికె 10, ఆర్జీ 3 జిఎం ఆఫీస్ ఉద్యోగులలో ఇంత వరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సెలింగ్‌ను శనివారం స్థానిక సిఇఆర్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌లో 566 క్వార్టర్లకు గాను 103 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సెలింగ్‌కు 38 మంది హాజరయ్యారు. అందులో 28 మంది క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూజిఎం అబ్దుల్ సలీం, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్ తదితరులున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నాలుగు రోజుల జైలు శిక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రెండవ సారి పట్టుబడ్డ చీటి మల్లేష్‌కు నాలుగు రోజుల జైలు శిక్ష పడ్డట్లు రామగుండం ట్రాఫిక్ సిఐ టి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ డి.వెంకటేష్ ముందు హాజరు పరచగా, నాలుగు రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. భవిష్యత్‌లో మద్యం సేవించి, వాహనం నడిపితే జైలు శిక్ష ఎక్కువగా విధించడంతోపాటు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

# గండిపడిన కల్వల ప్రాజెక్టు వెంటనే మరమ్మత్తులు చేపించాలి

**- ఎంపి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్**





**శంకరపట్నం, ప్రభాత వార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టుకు నీటి ప్రవాహం ఎక్కువై గండి పడిందని, వెంటనే మరమ్మత్తు పనులు మొదలు పెట్టాలని కరీంనగర్ ఎంపి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఎంపి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ మొదటిసారిగా కల్వల ప్రాజెక్టు గండి పడిన ఘటన సందర్శనకు విచ్చేసిన సందర్భంగా శంకరపట్నం మండల శాఖ అధ్యక్షులు, కేశవపట్నం ఎంపిటిసి ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. అనంతరం అనిల్ ఆధ్వర్యంలో కల్వల ప్రాజెక్టు గండిని వీణవంక, హుజురాబాద్, శంకరపట్నం మండల బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సందర్శించి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... తెలంగాణ సిఎం ఫామ్ హౌస్‌లో, ప్రగతి భవన్‌లో రాత్రి 12 గంటలకు గుర్తు వచ్చిన ప్రతి విషయాన్ని ఉదయం ప్రకటించడం జరుగుతుందని ఎద్దేవా చేశారు. టిఎస్ ఆర్టీసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి కేసీఆర్ పెద్ద కుట్ర పన్నారని, అందులో భాగంగానే రాష్ట్ర గవర్నర్‌ను ఆర్టీసి ఉద్యోగుల ఆమోదన కోసం బదనాం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి నుండి నేటి వరకు బిజెపి పార్టీ టిఎస్ ఆర్టీసి ఉద్యోగులకు అండగా ఉందని, ఆర్టీసి ఉద్యోగులను ఆమోదించడానికి రాష్ట్ర గవర్నర్ కు కేవలం ఐదు రోజుల వ్యవధి సరిపోదని, ఈ విషయాన్ని ఆర్టీసి ఉద్యోగులు గమనించాలని కోరారు. బిజెపి పార్టీ రాష్ట్ర గవర్నర్, ఏ గవర్నర్ అయినా ఉద్యోగులకు ఎలాంటి హానీ కలిగించే విధంగా పాలన కొనసాగించరని, రాష్ట్ర గవర్నర్ తమకు ఉన్న అధికారాలను వినియోగించుకోని తగిన న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా తెలంగాణ టిఎస్ ఆర్టీసి ఉద్యోగులు అన్ని విధాల శాంతియుతంగా ఉండాలని కోరారు. తెలంగాణలో సిఎం కేసీఆర్, తనయుడు రాజకీయాలు, బిడ్డ దందాలు, అల్లుడు కమిషన్లు కుటుంబ పాలన కొనసాగుతుందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలకు రైతులు వేసిన పంటలు అదోగతి పాలవుతుంటే బిఆర్ఎస్ పార్టీ సమావేశాల పేరుతో ఇతరరాష్ట్రాలకు వెళ్లి సమావేశాలు నిర్వహిస్తున్న సిఎం కేసీఆర్ రైతులకు తక్షణమే 20వేల రూపాయల నష్టపరిహారం అందించాలని, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అధికారులు లెక్క ప్రకారం 30వేలకు పైగా ఎకరాలు నష్టపోయినట్లు తమ దృష్టికి వచ్చినట్లు వెల్లడించారు. శంకరపట్నం మండలం కల్వల ప్రాజెక్టు గండిపడి శంకరపట్నం మండలంలోని కల్వల ప్రాజెక్టు మత్స్య కార్మికులు శంకరపట్నం, వీణవంక మండలాలకు చెందిన రైతులు నష్టపోయారని వెంటనే కల్వల ప్రాజెక్టు గండి మరమ్మత్తు పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి, సమ్మిరెడ్డి, జైపాల్, భాస్కర్, లోకేష్, మధు, రఘు, మండల నాయకులు నరేందర్, రాజిరెడ్డి, శివారెడ్డితో పాటు శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్ మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిగా మంత్రి కొప్పుల ఈశ్వర్

**- రామగుండం పార్టీ పగ్గాలు ఇచ్చిన అధిష్టానం - పార్టీకి లోబడి అందరూ ఉండాలి**

**- దశ దిశ నిర్దేశించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**- రాజధానిలో తేలిన రామగుండం పంచాయతీ**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బాధ్యతలు అప్పగించారు. రామగుండం ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా కోరుకంటి చందర్‌తో తలెత్తిన వివాదాలు శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ హాల్‌లో జరిగిన చర్చలలో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి రామగుండంలో బిఆర్ఎస్ పార్టీ నిర్ణయాలు, భవిష్యత్ కార్యక్రమాలు, అన్ని విషయాలపై మీ అందరికీ సన్నిహిత మిత్రులు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలకులుగా వ్యవహరిస్తారని ఆయనకు అందరూ సహకరించాలని కోరారు. సర్వే ఆధారంగా ప్రతి నియోజక వర్గంలో లాగానే రామగుండంలో పార్టీ టికెట్ కేటాయిస్తారని మంత్రి కెటిఆర్ తెలిపారు. ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఈ విషయం ప్రతి నాయకుడు గమనించాలని అన్నారు. ధర్మపురి, రామగుండం రెండు నియోజక వర్గాలలో మంత్రి, సీనియర్ శాసన సభ్యులు బాధ్యతలు తీసుకొని రెండింటిలో గులాబీ జెండాను ఎగురవేయాలని కోరారు. ఇక నుంచి ఆ రెండు నియోజక వర్గాలలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ మాటే ఆదేశాలుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆచరించాలని కెటిఆర్ సూచించారు. బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే సర్వేల ఆధారంగానే టికెట్ కేటాయిస్తారని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అందరికీ అర్హత గల పదవులు వస్తాయని పార్టీ అధిష్టానం పట్టాన తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్గియుండాలి

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ట్రాఫిక్ నియమ,నిబంధనలపై అవగాహన కల్గియుండాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం సిరిసిల్ల పాత బస్టాండ్ సమీపంలో జిల్లా పోలీస్ శాఖ, ఆర్ఎస్ఈ ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై ఎస్పి అఖిల్ మహాజన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ దేశానికి భవిష్యత్తు యువత దేశాన్ని ముందుకు తీసుకెళ్లేది యువత దురదృష్ట వశాత్తు ఎక్కువ మంది యువత రోడ్ ప్రమాదాలకు గురై చనిపోతున్నారని అన్నారు. విద్యార్థిని,విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అందరికి అవగాహన కల్గియుండాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరి తెలియజేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని అన్నారు. ఉచితంగా శిక్షణ ఇచ్చి లైసెన్స్ ఆర్ఎస్ఈ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, ఎన్ఐవో ఓజు, టౌన్ సిఐ ఉపేందర్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత





**- జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**

**- యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో హరితహారం**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని 15 వార్డులో గల ఎస్‌కెఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ప్రజలకు బ్యాంకింగ్ సేవలను అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ మొక్కలు నాటడం పట్ల యూనియన్ బ్యాంక్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. యూనియన్ బ్యాంక్ హైదరాబాద్ డిప్యూటీ జోనల్ అధికారి అరవింద్ కుమార్, నిజామాబాద్ రీజినల్ హెడ్మాన్ శంకర్, నిజామాబాద్ డిప్యూటీ రీజనల్ హెడ్ శివకోటయ్య, జగిత్యాల లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటరెడ్డి, మేనేజర్ చాణక్య, అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్, ఎస్‌కెఎన్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అశోక్, స్థానిక వార్డు కౌన్సిలర్ తోట మల్లికార్జున్, కళాశాల లెక్చరర్లు, ఇతర బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమీషనరేట్‌లో రెండవ రోజు కొనసాగిన వర్క్‌షాప్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమిషనరేట్ పరిధిలోని మహిళా హోంగార్డు నుంచి ఎస్ఐ స్థాయి అధికారులకు, సిబ్బందికి రెండు రోజుల వర్క్‌షాప్ శనివారం రెండవ రోజు జరిగింది. పెద్దపల్లి జోన్ మహిళా పోలీస్ అధికారులకు, సిబ్బందికి నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో సింధు హైదరాబాద్ సంస్థ వారు లీడర్షిప్ ట్రైనింగ్, వర్క్ లైఫ్ బ్యాలెన్స్, స్ట్రెస్ మేనేజ్మెంట్, ఓవరాల్ వెల్‌నెస్‌లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపి రెమా రాజేశ్వరి హాజరై మహిళా అధికారులను, సిబ్బంది ఉద్దేశించి మాట్లాడారు. కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న మహిళా అధికారులకు పని వాతావరణాన్ని మెరుగు పరచడం, వారి వృత్తిపరమైన సామర్థ్యం పెంచడం, వారి ఆత్మ విశ్వాసం పెంపొందించడం, సమర్థులైన పోలీసు అధికారులుగా తీర్చిద్దే బాధ్యతలో భాగంగా ఈ శిక్షణను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్, గోదావరిఖని ఏసిపి తుల శ్రీనివాస రావు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి వెంకటేశ్వర్లు, ఎఆర్ ఏసిపి సుందర్ రావు, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శుల రికార్డులను

# పరిశీలించిన అదనపు కలెక్టర్

**చందుర్తి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేస్తామని ప్రకటించగా, ఇందు కోసం ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయగా, శనివారం చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో బృందం పంచాయతీ కార్యదర్శుల రికార్డులను, వారి యొక్క ప్రగతి నివేదికలను పరిశీలించారు. చందుర్తి మండలంలో నాలుగు సంవత్సరాలు ప్రొబేషనరీ పూర్తి చేసుకున్న 11 మంది పంచాయతీ కార్యదర్శుల రికార్డులను పూర్తి స్థాయిలోపరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డిఎస్‌పి నాగేంద్ర చారి, ఎంపిడిఓ రవీందర్, ఎంపివో ప్రదీప్ తదితరులున్నారు.



## అధికారులతో జిఎం సమీక్ష సమావేశం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం జిఎం ఎ.మనోహర్ ఆర్జీ 2 ఏరియా ఇఅండ్ఎం అధికారులతో, జిఎం కార్యాలయం ముఖ్య అధికారులతో యంత్రాల యొక్క స్పేర్స్ వినియోగం, మరమ్మత్తులపై సమీక్ష నిర్వహించారు. రాబోయే రోజుల్లో అధిక ఉత్పత్తికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కూలంకషంగా చర్చించి సంస్థ డైరెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందించిన సూచనల ప్రకారం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి హెచ్ఇఎంఎం యంత్రాల పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోవాలని, భూగర్భ గనిలో కంటిన్యూస్ మైనర్, ఎల్‌హెచ్‌డి యంత్రాల పని తీరు, విడి భాగాలు, వాటి వినియోగం, పని గంటలు పెంచుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఓసిపి 3 స్టోర్స్ డిజిఎం హరి నారాయణ, గ్రూప్ ఇంజనీర్ చంద్ర శేఖర్ తదితరులున్నారు.

